TIMES OF VARTHA (30-03-24)F_times of varha main (13-2).qxd 3/31/2024 6:31 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్దన్ రెడ్డి

తెలంగాణ | ఆదివారం, 31 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 266 | పేజీలు 09 | వెల : 6/-

నేడు కెసిఆర్ పల్లెబాట

- రైతులకు బాసటగా కెసిఆర్ జిల్లాల పర్యటన
- నేడు సూర్యాపేట, నల్లగొండ, జనగామ జిల్లాల్లో
- ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్న కెసిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సాగునీరు అందక పంటలు ఎండిపోయి, అకాల వర్షాలతో దెబ్బతిని అల్లాడుతున్న రైతాంగానికి ధైర్యాన్ని నూరిపోసేందుకు బిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. ఆయన నేరుగా రైతుల వద్దకు వెళ్లి, రైతులకు అండగా ఉంటామని భరోసా కల్పించనున్నారు. ఆదివారం సూర్యాపేట, నల్లగొండ, జనగామ జిల్లాల్లోని పలు మండలాల్లో కెసిఆర్ పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు.

కెసిఆర్ పర్యటన షెడ్యూల్ ఇదే..

ఆదివారం ఉదయం 8:30 గంటలకు కెసిఆర్ ఎర్రవెల్లి నుంచి జిల్లాల పర్యటనకు రోడ్డు మార్గంలో బయలుదేరుతారు. జనగామ జిల్లాలోని ధరావత్ తండాకు ఉదయం 10.30 గంటలకు చేరుకుంటారు. అక్కడ ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. 11.30 గంటలకు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి మండలం, అర్వపల్లి మండలం, సూర్యాపేట రూరల్ మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు సూర్యాపేట రూరల్ మండలం నుంచి బయల్దేరి.. 1.30 గంటల వరకు సూర్యాపేట నియోజకవర్గంలోని ఎంఎల్ఎ క్యాంపు ఆఫీసుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎంఎల్ఎ క్యాంపు ఆఫీసులోనే భోజనం చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు విలేకరుల సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు ఎంఎల్ఎ క్యాంప్ ఆఫీసు నుంచి నల్లగొండ జిల్లాకు బయలుదేరుతారు. సాయంత్రం 4.30 గంటలకు నిడమనూరు మండలానికి చేరుకుని ఎండిపోయిన పంటలను పరిశీలించనున్నారు. సాయంత్రం 6 గంటలకు నిడమనూరు నుంచి ఎర్రవెల్లికి తిరుగు ప్రయాణం కానున్నారు. రోడ్డు మార్గం గుండా ప్రయాణించి రాత్రి 7 గంటలకు కెసిఆర్ ఎర్రవెల్లికి చేరుకోనున్నారు.

కరెంట్ కోతలుండొద్దు

- సీఎం రేవంత్
- వేసవి డిమాండ్‌కు సరిపడా విద్యుత్ లభ్యత ఉంది
- నిరంతర సరఫరాకు సన్నద్ధంగా ఉండాలి
- తాగునీటి కొరత రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- విద్యుత్, తాగునీటి సరఫరాపై అధికారులకు సీఎం రేవంత్ సూచనలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వేసవిలో పెరిగిన డిమాండ్‌కు సరిపడా విద్యుత్ లభ్యత ఉందని.. ఎక్కడా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండరాదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి తీవ్రతతో పెరిగిన డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరా చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని అన్నారు. కరెంట్ పోయిందనే ఫిర్యాదులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించాలని చెప్పారు. వేసవిలో విద్యుత్, తాగునీటి సరఫరాకు తీసుకోవాల్సిన చర్యలపై శనివారం అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు జారీ చేశారు. అత్యవసర సేవలైన విద్యుత్, తాగునీటి సరఫరాలపై తొలుత సమీక్ష నిర్వహించాలని సీఎం భావించినా, ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో కేవలం సూచనలు జారీ చేశారని సీఎంఓ కార్యాలయ వర్గాలు తెలిపాయి. వేసవి అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేసే కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా, పంటలు ఎండిపోకుండా, పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని చెప్పారు. గత ఏడాది కంటే రాష్ట్రంలో ఈ ఏడాది అత్యధికంగా విద్యుత్ సరఫరా చేయటం కొత్త రికార్డును నమోదు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. మార్చిలో డిమాండ్ గణనీయంగా పెరిగిందని, పీక్ డిమాండ్ ఉన్నా, కోత లేకుండా విద్యుత్‌ను అందించటంలో డిస్కంలు సమర్థవంతమైన పాత్ర పోషించాయని ప్రశంసించారు. ఆ శాఖ మంత్రి భట్టి విక్రమార్కని అభినందించారు.

తాగునీటి సరఫరాకు యాక్షన్‌ప్లాన్

అన్ని ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఏప్రిల్, మే, జూన్ వరకు స్థానికంగా ఉన్న నీటి వనరులను ఉపయోగించుకోవాలని సూచించారు. బోర్‌వెల్స్, బావులను తాగునీటి అవసరాలకు వాడుకోవాలని, సమీపంలో ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. సమస్య ఉన్న చోట తక్షణ పరిష్కారాలను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని ఆదేశించారు. గ్రామాలవారీగా డ్రింకింగ్ వాటర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని చెప్పారు. అవసరాన్ని బట్టి రాష్ట్రస్థాయి నుంచి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలలో తాగునీటి కొరత అధిగమించేందుకు వాటర్‌ట్యాంకులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ట్యాంకర్లు బుక్ చేస్తే ఆలస్యం లేకుండా 12 గంటల్లోపు అవసరమైన చోటకు చేరేలా చూడాలని, అందుకు సరిపడా ట్యాంకర్లు సమకూర్చుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.

భారీగా పెరిగిన విద్యుత్ డిమాండ్..

గత ఏడాదితో పోలిస్తే డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా గణనీయంగా పెరిగింది. రాష్ట్రంలో సగటున 9,712 మెగావాట్ల విద్యుత్ లోడ్ ఉంటుంది. గత రెండు వారాలుగా 14,000 మెగావాట్ల నుంచి 15,000 మెగావాట్ల పీక్ డిమాండ్ ఉంటోంది. ఏప్రిల్ నెల రెండోవారం వరకు ఇంచుమించుగా ఇదే స్థాయిలో డిమాండ్ ఉంటుందని విద్యుత్ అధికారులు అంచనా వేశారు. గత ఏడాది జనవరి నుంచి మార్చి వరకు సగటున రోజుకు 239.19 మిలియన్ యూనిట్ల(ఎంయూ) విద్యుత్ వినియోగం ఉంటే.. 2024 జనవరి నుంచి మార్చి మధ్యకాలంలో సగటున రోజుకు 251.59 ఎంయూల విద్యుత్ వినియోగం ఉంది. గత ఏడాది మార్చి 14న అత్యధికంగా 297.89 ఎంయూల విద్యుత్ వినియోగం ఉండగా, ఈ ఏడాది 308.54 ఎంయూల వినియోగం జరిగి కొత్త రికార్డును సృష్టించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది.

గ్యారంటీలకు నిధులు ఫుల్

- నిధుల సమీకరణకు పక్కా ప్లాన్ 6 గ్యారెంటీలకు
- ఖర్చు రూ.54 వేల కోట్లు కొత్త ఏడాబిలో రూ.64 వేల కోట్ల టార్గెట్ రాష్ట్ర రుణ
- ప్రణాళికకు ఆర్‌బిఐ గ్రీన్‌సిగ్నల్
- ఒక్కో త్రైమాసికంలో రూ.16 వేల కోట్లు
- ఆర్‌బిఐ నిధులే రాష్ట్రాలకు రక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నూతన ఆర్థిక సంవత్సరంలో (2024-25) ఆరు గ్యారంటీలను ఒక ఉద్యమంలా అమలుచేయాలని లక్ష్యంగా పెట్టుకొన్న నేపథ్యంలో అందుకు అవసరమైన నిధుల సమీకరణకు ఎలాంటి ఢోకా లేకుండా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్ర భుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభం కాబోయే కొత్త ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ ఆరు గ్యారంటీల రూపంలో అమలు చేయడానికి రూపొందించిన పథకాలకు అవసరమైన నిధుల కంటే మరో పది వేల కోట్ల రూపాయలను అదనంగానే సమీకరించుకునేందుకు రాష్ట్ర ఆర్థిక మంత్రిత్వశాఖ పక్కా ప్రణాళికను రూపొందించిందని, అంతేగాక అందుకు తగినట్లుగా తొలిదశలోనే విజయం సాధించిందని కొందరు సీనియర్ అధికారులు వివరించారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి బ డ్జెట్‌లో అదనంగా 54 వేల కోట్ల రూపాయలను వ్యయం చేయాల్సి వస్తుందని ప్రాథమికంగా అంచనా వేశామని, కానీ కొత్త ఆర్థిక సంవత్సరానికి (2024-25) రూపొందించుకొన్న రుణ ప్రణాళిక ప్రకారం ఏడాది ముగిసే నాటికి ఏకంగా 59,500 కోట్ల రూపాయల నుంచి గరిష్ఠంగా 64 వేల కోట్ల రూపాయల వరకూ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) నుంచే నిధులు వచ్చే విధంగా ఏర్పాట్లు చేశామని ఆ అధికారులు వివరించారు. ఆ విధంగా ఆర్‌బిఐని ఒప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు జరిపిన సమాలోచనలు, ప్రయత్నాలు ఫలించాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలు, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, అవసరాలు, ప్రజల కోర్కెలను నెరవేర్చడానికి, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ పా ర్టీ ప్రభుత్వం రూపొందించుకొన్న ప్రణాళికలను

మిగతా 9లో..

తెలంగాణ షిండే.. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

- ఆయన, మరో ఐదుగురు మంత్రులు బీజేపీతో టచ్‌లో ఉన్నారు
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపణలు
- కోమటిరెడ్డి కేంద్రమంత్రి గడ్కరీ వద్దకెళ్లి తెలంగాణలో షిండే పాత్ర పోషిస్తానని చెప్పారు
- కానీ ఆయనపై నమ్మకం లేక వారు అంగీకరించలేదు
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ కూల్చాల్సిన అవసరం లేదు.. వాళ్ల మంత్రులే కూల్చుతారు... ఇప్పటికే పది మంది సీఎం పదవిపై కన్నేశారు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీజేపీతో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితోపాటు మరో ఐదుగురు మంత్రులు టచ్‌లో ఉన్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీల వద్దకు మంత్రి వెంకట్‌రెడ్డి వెళ్లి తెలంగాణలో షిండే పాత్ర పోషిస్తానని చెప్పారన్నారు. కానీ ఆయనపై ఎవరికీ నమ్మకం లేదని, అందుకే ఆయనకు షిండే పాత్ర ఇవ్వడం లేదని వ్యాఖ్యానించారు. బీజేపీ హైకమాండ్‌తో ఆయన టచ్‌లో ఉంటూ.. బీజేపీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారనడం ఏమిటని పేర్కొన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. "మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ.. 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారని మాట్లాడుతున్నారు. వెంకట్‌రెడ్డితో ఆయన సోదరుడే టచ్‌లో లేరు. అలాంటిది బీజేపీ ఎమ్మెల్యేలు ఎలా టచ్‌లోకి వస్తారు. బీజేపీ ఎమ్మెల్యేల్లో ఎవరికీ అలాంటి చరిత్ర లేదు. మా పార్టీ వారిని ముట్టుకునే సాహసం చేయొద్దు. మా పార్టీ ఎమ్మెల్యేల్లో ఒక్కరిని ముట్టుకున్నా 48 గంటల్లో రాష్ట్ర ప్రభుత్వం కూలిపోతుంది. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి బీజేపీ ప్రజాస్వామ్యబద్ధంగా సహకరిస్తోంది. వెంకటరెడ్డికి దమ్ముంటే భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలి.

భయపెట్టి వసూళ్లు చేస్తున్నారు

రేవంత్‌రెడ్డి విపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా, అధికారంలోకి వచ్చాక మరో విధంగా మాట్లాడటం సమంజసం కాదు. కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులను విచారణల పేరుతో భయపెట్టి వసూళ్లకు పాల్పడుతున్నారు. రేవంత్ వసూళ్ల చిట్టా, ఆధారాలు మా దగ్గర ఉన్నాయి. రాష్ట్రంలో ఆర్ ట్యాక్స్ పేరిట రూ.3 వేల కోట్లు వసూలు చేశారు. ఆ డబ్బును దేశవ్యాప్తంగా రాజకీయాల కోసం కాంగ్రెస్ వినియోగిస్తోంది. తుగ్లక్ చేష్టలు చేస్తున్న రేవంత్‌రెడ్డిపై మా పోరాటం కొనసాగుతుంది. కాంగ్రెస్‌ది అసమర్థ ప్రభుత్వం. వైఫల్యాలను కప్పిపుచ్చుకొనేందుకు ఏదో ఒకఅంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోంది. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపీలను రాజీనామా చేయకుండా కాంగ్రెస్‌లో చేర్చుకుని టికెట్లు ఎలా ఇస్తున్నారు."అని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. రాజీనామాలు చేశాకే ఇతర పార్టీల వారిని బీజేపీ చేర్చుకుంటోందన్నారు.

ఐదేళ్లదేళ్లకోసారి పార్టీ మారే వ్యక్తా నా గురించి మాట్లాడేది?

- బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫైర్
- కాంగ్రెస్‌లో చేరుతా సాయం చేయాలని ఏలేటి నన్ను అడిగారు
- ఇప్పుడు నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు..
- భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రమాణం చేద్దాం.. రావాలని సవాల్

9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 31-03-2024

ఎడపల్లిలో ఘనంగా డాక్టర్స్ డే దినోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర అస్పత్రిలో శనివారం ఘనంగా డాక్టర్ డే నిర్వహించారు. డాక్టర్స్ డే సందర్భంగా అస్పత్రిలో ఏఎన్ఎం రేఖ కిరణ్ గౌడ్ దంపతులు వైద్యులను శాలువ కప్పి బొకేను అందజేసి ఘనంగా సన్మా నించారు. ఈసందర్భంగా అస్పత్రి వైద్యధికారి డాక్టర్.వినీత్ రెడ్డి,ఆయుష్ వైద్యులు డాక్టర్. వెంకటేష్‌లు మాట్లాడుతూ...ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా వారికి ప్రేమతో పలుకరించి వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. నిస్వార్థంగా, నిబద్ధతతో సేవలు అందిస్తున్నామని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అవసరమైన వైద్య చికిత్సలు అందించి ఉచితంగా మందులు అందించడం జరుగుతుంది అని వారు అన్నారు. ప్రజలు ప్రభుత్వ అసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని, నాణ్యమైన మందులు ప్రభుత్వం సరఫరా చేస్తోందని, అన్ని రకాల రోగాలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉన్నా యని వారు పేర్కొన్నారు. ప్రజలు వైద్యులను దేవుళ్ళతో సమానమంగా నమ్ముతారని,వారి ప్రాణాలను కాపడేది ఒక్క వైద్యుడే అని అటువంటి నమ్మకాన్ని ప్రజలకు వమ్ము చేయకుండా తాము వారికి వైద్య చికిత్సలు అందిస్తూవారి ప్రాణాలను కాపాడేందుకు తమ వంతుగా ప్రయత్నాలను చేస్తున్నామని వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్స్ డే సందర్భంగా తమ ను సన్మానించిన వైద్య సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈవో రాములు,సూపర్ వైజార్లు జీవమ్మ,భారతి,దేవేందర్, ఎంఎల్ హెచ్ పి శైలేజ, శైలేజ, శివకుమార్, ఏఎన్ఎం లు మాధవిలత,దేవకర్ణ, రేఖ, రాజ మణి, మహేశ్వరి,శిరీష,ఆయుష్ వైద్య సిబ్బంది రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బిజెపి మాటలు నమ్మి నమ్మవద్దు

- ఐదు రోజుల్లో తెస్తానన్న పసుపు బోర్డు ఎక్కడ ? ఐదేళ్లయిపాయే..
- వంద రోజుల్లో అమలు చేస్తానన్న పథకాలు ఎక్కడ? నేటికీ 113 రోజులు అయింది
- బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్
- నియోజకవర్గంలో అడుగడుగునా బాజిరెడ్డికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని నిజామాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శించారు. బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల సన్నాహక బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, రాజ్యసభ ఎంపీ కే. ఆర్. సురేష్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు, మాజి ఎమ్మెల్సీ వి.జి. గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. ముందుగా వేల్పూర్ మండల కేంద్రంలో అభినవ భద్రాచల సీతారామ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వేల్పూర్ మండల కేంద్రంలో పాదయాత్రలో ప్రజల ప్రజల దగ్గరికి వెళ్లి మంచి చెడు అడిగి తెలుసుకొని, రానున్న ఎంపీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, రాబోయే ఎంపీ ఎలక్షన్లో భారీ మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తామని ప్రజలు ముక్తకంఠంతో తెలిపారు. వేల్పూర్ మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ లో, బాల్కొండ (వీ) కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో వేరు వేరు గా నిర్వహించిన నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల సన్నాహక బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు, రానున్న ఎంపీ ఎలక్షన్లో విధి విధానాలు, కార్యకర్తలకు బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు చేస్తున్న అబద్ధం ప్రచారల గురించి, ఎండగట్టలని ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని, రాబోయే రోజుల్లో చేయవలసిన పనులను, నాయకులకు కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. ఓడ ఎక్కేదాకా ఓడ మల్లన్న.. ఓడ దిగిన తరవాత బోడి మల్లన్న అన్నట్లు రేవంత్ తీరు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రైతు రుణమాఫీ, రైతు భరోసా అంటూ మాయమాటలు చెప్పి, ఇప్పుడు సీఎం అయ్యాక రైతుల దిక్కు కూడా చూడకుండా హైదరాబాద్, ఢిల్లీ చక్కర్లు కొడ్తున్న మోసకారి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎలక్షన్లో ప్రజలు దురాశ కు పోయి దుఃఖాన్ని తెచ్చుకున్నారన్నారు. కాంగ్రెస్ అబద్ధ ప్రచారాలను నమ్మి మోసపోయారని, కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఎక్కడ అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎక్కడ... మూడు పంటలకు ఇస్తానన్న రైతుబంధు ఎక్కడ... 24 గంటల కరెంటు ఎక్కడ... రెండు లక్షల రుణమాఫీ ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజలకు అబద్ధం చెప్పి అధికారం ఎక్కారని, ప్రజలను అరిగోస పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. వడ్లకు అదనంగా 500 బోనస్ ఇచ్చి వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని చెప్పాలి కానీ ఇంతవరకు లేదన్నారు. రైతులకు కరెంటు లేక బోరుబావులు ఎండిపోయి పంటలు ఎండిపోయి రైతన్నలు హరిగోస పడుతున్నారన్నారు. స్థానికంగా ఉన్న నిజమాబాద్ ఎంపీ చేసింది శూన్యం.. ఏ ఒక్క గ్రామానికి వెళ్లి చేసిందిలేదు, సోషల్ మీడియాలో అబద్ధ ప్రచారాలు చెప్పడం తప్ప ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. మళ్లీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తావు అని ఇక్కడికి వచ్చినప్పుడు నిలదీయండన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకుల మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీ గంగాధర్ గౌడ్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పీ.ఓలు, ఏ.పీ.ఓలకు ప్రయోగాత్మక శిక్షణకై ఈవీఎంల కేటాయింపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై ప్రయోగాత్మకంగా శిక్షణ అందించేందుకు వీలుగా కట్టుదిట్టమైన భద్రత నడుమ శనివారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుండి ఆయా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలకు ఈవీఎంలను కేటాయించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ల పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఈవీఎంల కేటాయింపు జరిగింది. ఎన్నికల నిర్వహణ కోసం నియమించబడిన పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ జాబితాను అనుసరిస్తూ ఆయా సెగెంట్లకు కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లను సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అప్పగించగా, పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనాల్లో వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ఈ.సీ సూచనలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ఈవీఎంలను తరలించారు. ఈ ప్రక్రియలో బోధన్ ఆర్డీఓ రమేష్ రాథోడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం బోధన్ నియోజకవర్గం సాలూర మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సాలూర తహసీల్దార్ రమేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యూ. జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్ మాట్లాడారు. సాలూర మండల పరిధిలోని సాలూర, తగ్గెల్లీ, ఖాజాపూర్, హున్సా, మందర్న తదితర గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతి నెల మొదటిన వేతనాలను చెల్లించకపోవడంతో అనేక ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున చెల్లిస్తున్న మాదిరిగానే పంచాయతీ కార్మికులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో సమ్మె చేసిన కాలపు వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. జీతాల కోసం గ్రామ కార్యదర్శులను, పై అధికారులను అడిగితే పంచాయతీలలో డబ్బులు లేవని కొందరు, కొత్తగా స్పెషల్ ఆఫీసర్ సంతకాలు కాలేదని కొందరు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వట్లేదని, మరికొందరు ఇలా అనేక రకాల సాకులతో కార్మికుల కడుపులను కాల్చడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని భావిస్తున్నామన్నారు. ప్రతి నెల నెలా జీతాలు వచ్చే విధంగా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధిని, బడ్జెట్ ను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీలలో పనిచేసే కార్మికులకు, ఉద్యోగులకు పెండింగ్ ఉన్న జీతాలను వెంటనే చెల్లించి, ప్రతి నెల ఒకటవ తేదీన వారి జీవితాలను చెల్లించుటకు తగిన చర్యలను తీసుకోవాలని లేనియెడల భవిష్యత్తులో తీవ్రమైన పోరాటానికి వెళ్లవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి.శంకర్, కే. గంగాధర్, బి.సతీష్, ఎస్. రాములు, రాహుల్, సాయిలు, శంకర్, లక్ష్మీబాయి, సక్కుబాయి, సావిత్రి, గంగవ్వ, గోదావరి తదితరులు పాల్గొన్నారు.

కాన్వకేషన్ ఫీజు రూ. 700 నుంచి 3500 పెంచడం దుర్మార్గం

యూనివర్సిటీలకు నిధులు కేటాయించకుండా సర్టిఫికెట్స్ రూపంలో వసూలు చేయడం సిగ్గుచేటు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో కాన్వకేషన్ ఫీజు రూ.700 నుంచి ఏకంగా రూ.3500లకు పెంచడం దుర్మార్గమని, యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించకుండా విద్యార్థుల నుంచి సర్టిఫికెట్స్ ల రూపంలో వసూలు చేయడం సిగ్గుచేటని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పి.డి.ఎస్.యూ యూనివర్సిటీ కార్యదర్శి జయంతి అన్నారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ తెలంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో అడ్మిన్ బిల్డింగ్ ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జయంతి మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ వీసీ ఇష్టం వచ్చినట్లు సర్టిఫికెట్స్ యొక్క ఫీజులు పెంచడం సరైంది కాదని, దీనివలన పేద మధ్యతరగతి విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందని, యూనివర్సిటీ పరిధిలో చదువుతున్న వేలమంది విద్యార్థులపై అదనపుబారం పడిందని, యూనివర్సిటీలకు బడ్జెట్లు కేటాయించకుండా సర్టిఫికెట్స్ రూపంలో విద్యార్థుల నుంచి వసూలు చేయడం ఏంటని ప్రశ్నించారు. తక్షణమే పెంచిన ఫీజులను తగ్గించాలని లేనిచో పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తే. యూ పి.డి.ఎస్.యూ నాయకులు ప్రిన్స్, రవీందర్, అక్షయ్ ఆకాష్, హన్మండ్లు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

చైతన్య ప్రకాశిక కవిత్వంతో జీవన విధానం మార్పులు తేవాలి

విద్యాశాఖ సంయుక్త సంచాలకులు సరోజినీ దేవి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

చైతన్యంతో ప్రకాశించే మాటల మలయ మారుతం కవిత్వం అని, కవిత్వమైనా, పాట అయినా ప్రజలను అలరించడమే కాకుండా వారి జీవన విధానంలో మార్పును కూడా తీసుకురావాలని విద్యాశాఖ సంయుక్త సంచాలకులు పి సరోజినీ దేవి అన్నారు. కేర్ డిగ్రీ కళాశాలలో జరిగిన హరిదా రచయితల సంఘం" మంచి కవిత్వం " కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఘనపురం దేవేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాలడుగు నాగయ్య సమగ్ర సాహిత్యం పుస్తక పరిచయాన్ని నిర్వహించారు. అనంతరం అధ్యయనం, అభ్యసనం, సృజనాత్మకత పథంలో సాగుతున్న ఈ కార్యక్రమంలో కవులు కవయిత్రులు తమ కవిత్వాన్ని వినిపించారు. చిన్న చిన్న అంశాలను ఎలా కవిత్వంగా చిన్న పాటలుగా మలిచారో పాలడుగు నాగయ్య రాసిన దస్తి, బొమ్మలాట, మనిషి మారాలి వంటి కవితలను పాటలను ఆమె వినిపించారు. అనంతరం పంచ రెడ్డి లక్ష్మణ, నరాల సుధాకర్, కాసర్ల నరేష్ రావు, తిరుమల శ్రీనివాస్ ఆర్య, పద్మజా రెడ్డి, సుజాత, లక్ష్మి, వసంత లక్ష్మణ్, మద్దుకురి సాయిబాబు, గుత్తు ప్రసాద్, సిర్పలింగం, పద్మావతి, శంకర్ తమ కవిత్వాన్ని వినిపించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నవీన్, నాగనాథ్, మద్దుకూరి సాయిబాబు, కిరణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీపీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు సంబంధించి సీఎంసీ కళాశాలలో ఓట్ల లెక్కింపు చేపట్టనుండగా, ఈ మేరకు కౌంటింగ్ కోసం చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఇతర సహాయ రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, జగిత్యాల, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపుతో పాటు నిజామాబాద్ అర్బన్, రూరల్ అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కూడా సీఎంసీలోనే చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్లను, ఆయా సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు గదులు, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద చేపడుతున్న ఏర్పాట్లు, వసతులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నిశితంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. భద్రతాపరమైన అంశాలను పరిశీలిస్తూ, ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ హాళ్ల వద్ద సీ.సీ కెమెరాల ఏర్పాటు, తాగునీరు, విద్యుత్, కౌంటింగ్ టేబుల్స్, కౌంటర్లు, ఇతర సదుపాయాలకు సంబంధించి కొనసాగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సిసి కెమెరాల నిఘాలో నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని చోట్ల విద్యుత్ వసతి, ఫ్యాన్లు, లైట్లు పని చేస్తున్నాయా లేదా అన్నది పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని ట్రాన్స్కో ఏ.డీ.ఈ రాజశేఖర్ ను ఆదేశిస్తూ ప్రత్యామ్నాయంగా జెనరేటర్ సదుపాయాన్ని కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా అన్ని స్ట్రాంగ్ రూంలలో ఫైర్ అలారమ్ లను తప్పనిసరిగా అమర్చాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి మురళి మనోహర్ రెడ్డిని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండాలని, ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ఆర్డీఓలు రాజాగౌడ్, రమేష్ రాథోడ్, కార్మిక శాఖ అధికారి యోహాన్, విజయేందర్ రెడ్డి, మెప్మా పీ.డీ రాజేందర్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 31-03-2024

కాకతీయ ఒలంపియాడ్‌లో టెక్నోనికా 2024 రోబోటిక్ ఫెస్ట్

ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన డి ఐ డి ఓ రఘురాజ్

400లకు పైగా రోబోటిక్ ప్రదర్శనలు

కొత్త ఆవిష్కరణలకు బీజం ఇలాంటి రోబోటిక్ ప్రదర్శనలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాకతీయ ఒలంపియాడ్ స్కూల్లో టెక్నోనిక్ 2024 రోబో ఫెస్ట్ ఘనంగా జరిగింది. జిల్లా కేంద్రంలోని ప్రగతి నగర్ లో గల యమునా క్యాంపస్, సుభాష్ నగర్ లోని కె ఓ ఎస్ క్యాంపస్ ఆధ్వర్యంలో ఆర్మూర్ రోడ్ లోని శ్రీరామ గార్డెన్లో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి రఘురాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారం భోత్సవం చేశారు. మాట్లాడుతూ 400కు పైగా ప్రదర్శనలు ఒకేచోట ప్రదర్శించడం రోబోటిక్ హబ్ గా అనిపిస్తుందన్నారు. రోబోటిక్ టెక్నోనిక - 2024, సౌత్ ఇండియా బిగెస్ట్ రోబో ఫెస్ట్ ప్రదర్శన వీక్షకులను, సందర్శకులను ఆకర్షించాయనడంలో నేను మాత్రం సందేహం లేదు అన్నారు. ఇంత పెద్ద ఎత్తున ప్రదర్శనలు ఒకే చోట రోబోటిక్ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిం చడం అభినందనీయమన్నారు. ఇలాంటి రోబోటిక్ ప్రదర్శనల వల్ల విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే కొత్త ఆవిష్కరణలకు బీజం పడుతుందన్నారు. పాఠశాల స్థాయిలో నూతన ఆవిష్కరణలు గైడ్ టీచర్ ఆధ్వర్యంలో ప్రదర్శించడం ద్వారా భవిష్యత్తులో ఎన్నో ఆవిష్కరణలకు విద్యార్థులు రూప కర్తలు కానున్నారని అన్నారు. లక్షల వరకు ఖర్చు వెచ్చించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్న కే ఓ ఎస్ డైరెక్టర్ రామోజీ రావు ఆలోచన విధానాన్ని ప్రత్యేకంగా అభినందించారు. లాభార్జనే ధ్యేయంగా పాఠశాలలను నడుపుతున్న ఈ రోజుల్లో విద్యార్థుల సృజనాత్మకతను, నూతన ఆవిష్కరణలను సృష్టించడం కోసం ఎక్కడ రాజీ పడకుండా యాజమాన్యం ఆవిష్కరణల కోసం ప్రోత్సహించడం గొప్ప విషయం అన్నారు. ప్రాథమిక తరగతుల విద్యార్థులు సైతం రోబోటిక్ ప్రదర్శన ఇస్తూ ఉత్సాహంగా ప్రదర్శించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. హైదరాబాద్ నగరాలలో ఇంజనీరింగ్ కళాశాలలో ప్రదర్శనలు తిలకిస్తున్నట్లు అనిపించిందని, కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ సి. హెచ్. రజినీకాంత్ వారి కుమారులు రాజా, రామోజీ రావు, తేజస్విని లను విద్యారంగంలోనే కొనసాగేలా చేయడంతో పాటు వారు పాఠశాలలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ విద్య అభివృద్ధికి తోడ్పడుతూ నాణ్యమైన విద్యకు పెద్దపీట వేయడం గొప్ప విషయం అన్నారు. చైర్మన్ రజినీకాంత్, డైరెక్టర్ రామోజీ రావు మాట్లాడుతూ.. విద్యార్థులు కోసమే ఈ రోబో ఫెస్ట్ అని, ఈ ప్రదర్శనలు రెండు రోజులు కొనసాగుతాయన్నారు. ఖర్చుకు వెనకాకుండా తల్లి దండ్రుల నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయకుండా ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామని, విద్యార్థుల పట్టుదల, ఉత్సాహం చాలా సంతోషంగా ఉందని, రానున్న రోజుల్లో మరెన్నో రోబో ఫెస్ట్ లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ రోబో ఫెస్ట్ లో డైరెక్టర్లు రామోజీరావు, తేజస్విని, రాజా, ప్రిన్సిపల్ చంద్రశేఖర్, కిరణ్ కుమార్, గిరిధర్, విద్యార్థులు, విద్యార్థుల తల్లదండ్రులు పాల్గొన్నారు.

టిఎన్జీవోస్ కేంద్ర సంఘం ఉపాధ్యక్షుడిగా గైని గంగారం

జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

టీఎన్జీవో కేంద్ర సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గైని గంగారామ్ ను జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. టీఎన్జీవో కేంద్ర సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఆదేశానుసారం, ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ అధ్యక్షతన ఐడిఓసిలో గల టీఎన్జీవోస్ కార్యాలయంలో టిఎన్జీవో కేంద్ర సంఘం లో ఉపాధ్యక్షునిగా ఎన్నికైన గైని గంగారం టీఎన్జీవో జిల్లా పక్షాన సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో బాధ్యులు పోల శ్రీనివాస్, ఎమ్. సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, దినేష్ బాబు, వసుమతి దేవి, ఉమా కిరణ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

వర్ని మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వర్ని మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో గల మినార్ పల్లి, సంగం గ్రామాలలో శనివారం వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం అయ్యాయి. జిల్లా సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్ పల్లె పాపయ్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమములో క్లస్టర్ ఆఫీసర్ రవీందర్, ఏ ఈ ఓ అనుజా, సంఘ సి.ఈ.ఓ.లు హనుమాండ్లు, అశోక్, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షుని ఆధ్వర్యములో మహాజన సభ

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల కేంద్రములోగల,ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం 83 వ మహాజనసభ నూతన ఛైర్మెన్ బూరోళ్ల అశోక్ ఆధ్వర్యములో జరిగింది. ఈ సందర్భముగా ఈ సంఘం యొక్క సి ఈ ఓ లాభనష్టాలను చదివి వినిపించారు.2021, 2022 సంవత్సరములో కోటిపైచిలుగు మిగిలాయి అని చదువగానే రైతులంతా అవి ఏ మయ్యాయని, అలాగే ప్రతి సంవత్సరం లాబాలను కచ్చితంగా చూపాలని మూకుమ్మడిగా అడిగారు. సెక్రెట్రిని నీ లెక్కలు తప్పుడులెక్కలని ప్రభుత్వాధికారులు ఆడిట్ చేసిన విధంగా మిగులు లెక్కలు చూయించాలని, ఇంతకు ముందున్న ఛైర్మెన్లు ఎవరు ఎన్ని దండుకుతిన్నారో చెప్పాలని పట్టు పట్టారు. ఈ సందర్భముగా సభలో కొద్దిసేపు గంధరగోళం ఎర్పడ్డది.ఎ ఛైర్మెన్ ఎంత దోచుకున్నాడో రైతుల మందరమూ జిల్లా కలెక్టర్,సంబంధిత పై అధికారుల దగ్గరకు వెళ్లి, రికవర్ చేయిస్తామన్నారు. అలాగే సొసైటీ నూతన చైర్మెన్ బూరోళ్ల ఆశోక్ మాట్లాడుతూ, వచ్చేనెల 2వ తేదీ వడ్లకొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయిస్తానని అన్నారు. ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో యుండి వడ్లుకొనుగోలులోరైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నిజాగ్రత్తలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమములో ఛైర్మెన్ తోపాటు వైస్ చైర్మెన్ గుండారం శేఖర్,డైరెటర్లు, మాజీ చైర్మెండ్లు, రైతులు పాల్గొన్నారు.

ముగిసిన పది పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలములో నేటితో (శనివారం)పదవితరగతి ఫైనల్ పరీక్షలు ప్రశాంతగా ముగిషాయి. 6 పరీక్ష కేంద్రాలలో 630 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయవలసియుండగా, కల్లడి కేంద్రములో ఒక విద్యార్థి మాత్రమే స్వంత కారనాలవలన పరీక్షలు వ్రాయకపోగా, మిగితా 629 విద్యార్థులు వ్రాశారని ఇంచార్జ్ మండల విద్యాధికారి రాజా గంగారెడ్డి తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గత పది రోజుల క్రితం ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిసాయి. ఎడపల్లి మండలంలో మూడు పరీక్షా కేంద్రాల్లో ఈనెల 18న ప్రారంభమైన పదవతరగతి పరీక్షలు మొదటిరోజు నుండి ప్రశాంతంగా కొనసాగాయి. పది పరీక్షలు శని వారం ముగియడంతో ఉత్సాహంతో విద్యార్థులు తాము ఈ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధిస్తామని ధీమావ్యక్తం చేశారు. మండలంలో ఏర్పాటు చేసిన మూడు పరీక్షా కేంద్రాలలో 379 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 379 మంది విద్యార్థులు హాజరయ్యారు, ఎవరుకూడా గైర్హాజరు కాలేరని ఎంఈఓ రామారావు తెలిపారు.చివరి పరీక్ష కావడంతో విద్యార్థులు ఆనందంవ్యక్తం చేస్తూ తాము రాసిన పరీక్షల్లో ప్రతి సబ్జెక్టులో ఉత్తమ మార్కులు సాధించి మంచి గ్రేడును పొందుతామని దీమావ్యక్తం చేశారు.

అంతర్జాతీయ కథాసదస్సులో పాల్గొన్న గుండారం విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యా విభాగం

కెనడా దేశం కేంద్రం, తెలుగుతల్లి, గడుగ్గాయి పత్రికల సౌజన్యం నిర్వహించిన " ఊ కొడతారా ! బుజ్జాయిల కథలు" అనే శీర్షికతో అంతర్జాతీయ స్థాయిలో జూం మీటింగు ద్వారా ఆన్లైన్ లో నిర్వహించిన కథాసదస్సులో గుండారం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొని తమ కథలను వినిపించారు. భారత సమయానుసారం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 వరకు ఈ సదస్సు జరిగింది. ఇందులో పాల్గొన్న గుండారం ఉన్నతపాఠశాల విద్యార్థులు కథలు వినిపించారు. ప్రపంచ వ్యాప్తంగా 10 దేశాలు, 150 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో లాస్య - శూర్పనఖ, కృష్ణవేణి - జటాయువు, ఇందు - చేసిన తప్పు, శ్రీవేణి - సింహం చిట్టెలుక, మధుమీనాక్షి- కోడిపుంజు, సాయిహర్షిత - సాధువు, నీహారిక - నీతస్వయంవరం, శ్రుతిరెడ్డి మితిమీరిన ఆశ, స్పందన - రాజు, సంజన - తెలివైన రైతు, అశ్విని - గర్వం పనికి రాదు అనే కథలను వినిపించారు. పాఠశాలలో ఈ విద్యార్థుల కోసం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. స్పష్టమైన ఉచ్చారణతో చక్కని భావవ్యక్తీకరణతో, హావభావాలతో తేటతెలుగును సమర్థవంతంగా పలికించిన విద్యార్థులను కెనడా లోనీ నిర్వాహకులు రాయవరపు లక్ష్మీ, ఉదయశ్రీ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను సిద్ధంచేసిన ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్ల నరేశ్ రావు, డాక్టర్ వారె దస్తగిరి, శ్రీపాద్ ను అంతర్జాతీయ గుర్తింపు పొందిన విద్యార్థులనూ, ప్రధానోపాధ్యాయులు బి. అమర్ నాథ్ అభినందించారు.

విఠలేశ్వర ఆలయంలో బాజిరెడ్డి గోవర్ధన్ పూజలు

స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కేంద్రములో గల పాండురంగా విటలేశ్వర, అయ్యప్ప సహిత, ఆంజనేయ పంచాయతన, ఆలయంలో బిఆర్ఎస్ నిజామాబాద్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, వీజీ గౌడ్ తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.ముందుగా సమాచారం తెలుకొని ఆయనకు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భముగా ఆయన మండల కార్యకర్తలతో మాట్లాడుతూ, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పార్టీ భలోపేతానికి కృషి చేయాలన్నారు. తాను ఎంపీగా గెలిస్తే కార్యకర్తలందరికీ అందుబాటులో యుండి, ప్రజాసేవలో ముందుంటానన్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కుడుకల రాజు,మాజీ మండల అధ్యక్షులు తిరుమల నర్సాగౌడ్,మండల కొఆప్షన్ మెంబర్ కోక హైమద్, సింగంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాథోడ్ గంగాధర్, మాక్లూర్ గ్రామ బి ఆర్ ఎస్ కమిటి శాఖ అధ్యక్షులు తాజు, దుర్గానగర్ కింది తాండా గ్రామాశాఖ అధ్యక్షులు జోర్ సింగ్,మాక్లూర్ పాఠశాల ఎస్ ఎం సి ఛైర్మెన్ మర్ల దత్తాద్రి, బీఆర్ఎస్ మైనార్టీ మండలాధ్యక్షులు కరీమ్, మాక్లూర్ మాజీ విడిసి అధ్యక్షులు దర్గల సాయిలు, ఎడపల్లి అబ్బులు, రాచర్ల గంగాధర్,పెద్దలు, అలాగే కొత్తరాజమోల్ల రాజు, దశరత్ రాముడు,తదితరులు పాల్గొన్నారు.

డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డిని కలిసిన దామరంచ సొసైటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నూతనంగా ఎన్నుకోబడినటువంటి డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన దామరంచ సొసైటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి , కొత్తపల్లి సొసైటీ చైర్మన్ డాక్టర్ సునీల్ కుమార్, తదితరులున్నారు.

ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయొద్దు.. ప్రమాదాలకు కారకులు కావద్దు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రైతులు తాము పండించిన వరి, ఇతర ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయొద్దని బోధన్ పట్టణ సీఐ వీరయ్య సూచించారు. శనివారం మండలంలోని బేలాల్ గ్రామ శివారు రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయడం మూలంగా వాహన ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. గతంలో రోడ్లపై ఆరబోసిన ధాన్యం మూలంగా వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. రైతులు పండించిన తమ ధాన్యాన్ని కళ్ళల్లోనే ఆరబోసుకోవాలని, రోడ్లపై ఆరబోసి ప్రమాదాలకు ఆస్కారం ఇవ్వద్దన్నారు. రోడ్లపై ధాన్యాన్ని ఆరబోస్తే తగు చర్యలు తీసుకుంటామని రైతులకు సూచించారు.యువత కూడా చెడు వ్యసనాలకు గురై తమ జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. వాహనాలను అజాగ్రత్తగా నడిపి ప్రమాదాలకు గురై కన్నవారికి కడుపు కోతను తీసుకురావద్దని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను డ్రైవింగ్ లైసెన్స్ ను దగ్గర ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 31-03-2024

బీర్కూరు మండల ఏఎస్ఆర్ ఫౌండేషన్ నూతన కార్యవర్గం ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ పట్టణ కేంద్రంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ బీర్కూర్ మండల కమిటీని ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు- షేక్ అజీమోద్దీన్, ప్రధాన కార్యదర్శి-క్యాదని లింగప్ప, కోశాధికారి-షేఖ్ ఎత్తేశం, ఉపాధ్యక్షుడు-సంగేమ్ మచ్చేందర్, సహాయకార్యదర్శి-మూఢ జీవం,గైక్వాడ్ గోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ-నీరడి యాదవ్, సోషల్ మీడియా కార్యదర్శి -నవీన్ గౌడ్, సలహాదారు-నునావత్ వెంకట్,షేక్ ఇమ్రాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అయ్యల సంతోష్ మాట్లాడుతూ ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ అక్షరం,ఆరోగ్యం,అభివృద్ధి అనే నినాదంతో పనిచేస్తుందని,ప్రతి గ్రామానికి సేవ కార్యక్రమాలు విస్తరించే విధంగా సభ్యుల సహాయంతో ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ సార్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బంగారు రవి,జిల్లా నాయకులు బొప్పని శ్రీనివాస్,సంగు బాలకృష్ణ, గోవర్ధన్, తదితరులు, పాల్గొన్నారు.

గౌరిశెట్టి వారి వివాహానికి హాజరైన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణానికి చెందిన గౌరిశెట్టి సంజయ్ సోదరుడు అనిల్ కుమార్తె వివాహానికి హైదరాబాదులో శనివారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గౌరిశెట్టి సంజయ్ ,ప్రవీణ్ రెడ్డి, రాజశేఖర్, సుభాష్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శంకర్, రాజేశ్వర్, రాధా కిషన్, తదితరులు, పాల్గొన్నారు.

ఎన్నికలలో ప్రలోభాలను నిలువరించేందుకు గట్టి నిఘా

ప్రతి ఖర్చును లెక్కించాల్సి ఉంటుంది

ప్రలోభాలకు వినియోగించే వాటిని స్వాధీనం చేసుకోవాలి

చెక్ పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

ఆన్లైన్ బ్యాంక్ లావాదేవీల పై ప్రతిరోజు నివేదిక సమర్పించాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ఎన్నికల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, ఎలాంటి ప్రలోభాలకు అవకాశం లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు సంబంధిత అధికారులు గట్టి నిఘా కొనసాగిస్తూ అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో శనివారం కలెక్టర్ నేతృత్వంలో జరిగిన జిల్లా ఇంటలిజెన్స్ కమిటీ సమావేశంలో పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి, ఇతర సహాయ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., ఎన్నికలలో వ్యయ నియంత్రణ ప్రధాన అంశమని, ప్రతి ఖర్చును లెక్కించవలసి ఉంటుందని అన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే డబ్బు, మద్యం, కానుకలు, మత్తు పదార్థాలు తదితర వాటిపై గట్టి నిఘా ఉంచాలని, ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరించే కేసులు నమోదు చేసి, ప్రలోభాల కోసం వినియోగించే నగదు, వస్తువులు, మద్యం నిల్వలు తదితర వాటిని స్వాధీనం చేసుకోవాలన్నారు. ఇందుకు నియమించిన ఫ్లైయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలెన్స్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్, వీడియో వీవింగ్ బృందాలు, సెక్టోరల్ అధికారులు సమర్థవంతంగా పని చేయాలని కోరారు. ఆబ్కారీ, రవాణా, వాణిజ్య పన్నులు తదితర శాఖల సిబ్బందితో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, 10 లక్షలు పైగా డబ్బు పట్టుపబడిన సందర్భంలో ఆదాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు. గిఫ్ట్ వస్తువుల రవాణాపై వాణిజ్య పన్నుల అధికారులు దృష్టి పెట్టాలన్నారు. తనిఖీలకు సంబంధించిన వివరాలను నిర్ణీత నమూనాలో రిజిస్టర్లలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని హితవు పలికారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు వాటిని పరిశీలించేందుకు అవకాశం ఉన్నందున రికార్డుల నిర్వహణ సక్రంగా చేపట్టాలని సూచించారు. అనుమానాస్పద ఆన్ లైన్ బ్యాంకు లావాదేవీలపై రోజు వారీగా నివేదిక అందించాలని, ఎక్కువ మొత్తంలో నగదు బదిలీ జరిగే ఖాతాలను గుర్తించి వివరాలు సమర్పించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రావును ఆదేశించారు. అక్రమ మద్యం నిల్వలు, మద్యం రవాణాపై దాడులు నిర్వహించాలని ఆబ్కారీ అధికారులకు సూచించారు. వైన్ షాప్ లలో సి.సి కెమెరాలు పనిచేసేలా పర్యవేక్షణ చేయాలని, గతేడాది మార్చ్, ఏప్రిల్, మే నెలల్లో జరిగిన మద్యం అమ్మకాల వివరాలను ఏ.ఆర్.ఓలకు అందించాలని, దీనివల్ల ప్రస్తుతం మద్యం అమ్మకాలలో ప్రలోభాల పర్వాన్ని గుర్తించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సులలో కార్గో సేవల ద్వారా, రైల్వే ద్వారా ఏవైనా వస్తువులను ఎన్నికలలో ప్రలోభాల కోసం పంపిస్తున్నారనే అనుమానం కలిగితే, వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ఆర్టీసీ, రైల్వే అధికారులకు సూచించారు. ముఖ్యంగా చీరలు, హ్యాండ్ బ్యాగులు, టోపీలు, టీ-షర్టులు వంటి వాటిని పెద్ద మొత్తంలో కార్గో సేవలు వంటి వాటి ద్వారా దిగుమతి చేసుకునే అవకాశం ఉన్నందున కట్టుదిట్టమైన నిఘా ఉంచాలన్నారు.

తనిఖీల్లో మద్యంతోపాటు నగదును పట్టుకున్నాము : సీపీ కల్మేశ్వర్

సీ.పీ కల్మేశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి విస్తృత తనిఖీలు చేస్తూ పలుచోట్ల నగదుతో పాటు మద్యాన్ని పట్టుకున్నామని అన్నారు. గత శాసన సభ ఎన్నికల తరహాలోనే ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలలోనూ ఆయా శాఖల అధికారులు చక్కటి సమన్వయంతో సమిష్టిగా కృషి చేస్తూ అక్రమ నగదు, మద్యం, కానుకల పంపిణీ వంటి ప్రలోభాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆకతాయిలకు షీ టీం పోలీసుల కౌన్సిలింగ్

షీ టీంను అభినందించిన ఎస్సై గోవర్ధన్, స్థానిక మహిళలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

గ్రేటర్ వరంగల్ శంభునిపేట, రంగసాయిపేట ప్రాంతాలలో మహిళలపట్ల ఆకతాయిలు ఇబ్బందులు పెడుతున్నారు అనే విషయాన్ని తెలుసుకున్న షీ టీం బృందం శనివారం రెక్కీ నిర్వహించి, 15మంది ఆకతాయిలపై మెరుపుదాడి చేసి, తమదైన శైలిలో ఆకతాయిలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ విషయంపై రెక్కీ నిర్వహించి, ఆకతాయిలను పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చిన షీ టీం బృందాన్ని మిల్స్ కాలనీ పోలిస్ స్టేషన్ ఎస్సై గోవర్ధన్ అభినందించారు. అనంతరం ఎస్సై గోవర్ధన్ మాట్లాడుతూ... మహిళల రక్షణ కొరకు షి టీం బృందం ఎల్లప్పుడూ పనిచేస్తుందని, ఎలాంటి సమయాల్లో ఐనా, ఎవరైనను మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా వాట్సాప్ లో గాని, ఫేస్బుక్లో గాని, ఇంస్టాగ్రామ్ లో గాని, ఏ విధంగానైనా మహిళలకు ఇబ్బంది కలగజేస్తే, బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకొని, మహిళలకు న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు సంభవిస్తే షీ టీం ను సంప్రదించి, మహిళలు పోలీసుల సేవలను పొందాలని సూచించారు. ఏదై నా సమాచారం ఇవ్వాలనుకుంటే ఈ నెంబర్లను 87126 85257, 8712685142, 8712685270 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, కుమారస్వామి, విద్యా సాగర్, హెడ్ కానిస్టేబుల్ బిచ్యనాయక్, వీరేందర్, సూర్యనారాయణ, బండి భాస్కర్, కానిస్టేబుల్స్ రామ్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ ఆఫీసర్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

వజ్జపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా గాదె చిన్నన్న

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం వజ్జపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా గాదే చిన్నన్నను మండల అధ్యక్షులు జూకంటి సంగారెడ్డి, జనరల్ సెక్రటరీ లక్ష్మీపతి, యూత్ అధ్యక్షులు అన్వేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నన్న మాట్లాడుతూ నాపై నమ్మకంతో గ్రామ అధ్యక్షుడిగా నియమించినందుకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటానని, ఎల్లవేళలా గ్రామాభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. కొత్త, పాత తేడా లేకుండా అందర్నీ కలుపుకొని పోయి పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తామని అన్నారు. కమిటీ ఉపాధ్యక్షులుగా గైని గంగాధర్, కార్యదర్శిగా ఒడ్డే గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా కె. హరీష్ రావు, సోషల్ మీడియా ఇన్చార్జిగా కాట్యాడ కమలాకర్ రావు, సలహాదారుడు కాట్యాడ శ్యామ్ రావు, బిసి సెల్ శ్రీనివాస్ గౌడ్, ఎస్ సి సెల్ గైని మొగులయ్య, క్యాషియర్ గా కాట్యాడ ప్రభాకర్ రావు, యూత్ అధ్యక్షులు కలికోట స్వామి ఉపాధ్యక్షులు గాదే ప్రశాంత్, లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు గణేష్ రావు, జాల నడిపి గంగాధర్, గాండ్ల బాలరాజు, ఎర్రస్వామి, లింగాల పెద్ద సాయిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ జగదాంబ- శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిరం 20వ వార్షికోత్సవం

పాల్గొన్న మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

గాంధారి మండలం వెంకటాపూర్ లోని శ్రీ జగదాంబ- శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిరం 20వ వార్షికోత్సవము, జాతరలో పౌరాదేవి పీఠాధిపతి బాబుసింగ్ మహారాజ్ తో కలిసి పాల్గొన్న మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి . ఆయన వెంట ఉన్న జిల్లా బంజారా సేవా సమితి అధ్యక్షులు బద్యానాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుద్దాల అంజిరెడ్డి, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు. తదితరులు, ఉన్నారు.

వివాహానికి పుస్తె మట్టెలు అందచేత

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

అనాధ మహిళ వివాహానికి పుస్తెమట్టెలు అందజేశారు. మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన రేఖ అనాధ మహిళగా ఉంటున్నారు. ఆమె వివాహానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున చేయూతను అందించారు. పలువురు దాతలు ముందుకు వచ్చి వివాహాన్ని జరిపిస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన కిష్టారెడ్డి ఆమె వివాహానికి పుస్తె మట్టెలు అందజేశారు. ఇతర సామాగ్రి సైతం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఇంచార్జ్ ఎంపీడీవో గా ప్రవీణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ ఇంచార్జ్ మండల అభివృద్ధి అధికారిగా ప్రవీణ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేసిన మండల అభివృద్ధి అధికారి సంతోష్ రెడ్డి ఇటీవల ఏసీబీ అధికారులకు చిక్కారు. దీంతో ఆయన స్థానంలో మండల పంచాయతీ అధికారిగా పని చేస్తున్న ప్రవీణ్ కుమార్ కు ఇంచార్జ్ మండల అభివృద్ధి అధికారిగా పదవి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు అధికారుల సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

ఆసుపత్రి కార్మికులకు నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ఆర్డిఓ ఆఫీస్ ముందు శనివారం నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్, ఎం సి హెచ్ హాస్పిటల్ లలో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ లకు సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా రావాల్సిన 4 నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో బాన్సువాడ ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డి ఏ ఓ సువర్ణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ స్పందించి కాంట్రాక్టర్కు సకాలంలో బిల్లులు చెల్లించి కార్మికులకు రావలసిన నాలుగు నెలల బకాయి వేతనాలు వారి ఖాతకు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో రేణుక, సురేఖ, భారతి, వినోద, లక్ష్మి, మ్యాతరి గంగారం, గంగారాం, తదితరులు, పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 31-03-2024

సత్యవతి చూపు... కాంగ్రెస్ వైపు...?

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

బీఆర్ఎస్ పతనం శరవేగంగా కొనసాగుతోందా..? కేసీఆర్ అత్యున్నతంగా గౌరవించిన నేతలు సైతం.. హస్తం దెబ్బకు మాజీ తాజా నేతలు ప్రవర్తిస్తున్నారా..? పార్టీ సంక్షోభ సమయంలో రెక్కలు చాచి ఎగిరేందుకు ప్రయత్నిస్తున్నారా..? అంటే అదేనని అనిపిస్తోంది.మాజీ సీఎం కేసీఆర్ .. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కి పార్టీలో అమితప్రాధాన్యమిచ్చారు. ఎమ్మెల్సీ ఇచ్చి ఏకంగా మంత్రి పదవి ఇచ్చిగౌరవించారు. ఆపై ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జిల్లాలపై పూర్తి స్వేచ్ఛ అధికారాన్ని ఇచ్చారు. తన కుటుంబంలోని వ్యక్తిని మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా ఎంపిక చేశారు. ఇక పార్టీనేతల ఎంపికలోనూ అసెంబ్లీ ఎన్నికల సమయంలోను ఆమె మాటకు అమిత ప్రాధాన్యమిచ్చారు. చాలా వరకూ ఉమ్మడి వరంగల్ పార్టీనేతలకు సమస్యలు వస్తే, సత్యవతి సలహాలతోనే హైకమాండ్‌ను కలిసేవారని చెబుతారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లు కూడా సత్యవతి మాటకు విలువ ఇచ్చేవారు. అలాంటి సత్యవతి కుటుంబం ఇప్పుడు పార్టీ మారుతోందనే సంకేతాలు వినిపిస్తున్నాయి.ఒకవేళ సత్యవతి నియోజీక వర్గంలోని ఆమె అనుచరులు పార్టీ మారితే

డోర్నకల్ లో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడే అవకాశాలు ఉన్నాయి.పార్టీ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో... సత్యవతి కాంగ్రెస్ లోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారన్న వార్తలు.. గులాబీ పార్టీని కుదిపేస్తున్నాయి. కాగా నియోజిక వర్గంలోని వారి ముఖ్య అనుచరులతో సత్యవతి రహస్యంగా చర్చలు జరుపుతున్నట్లు సమాచారం ఏ ది ఏమైనా సత్యవతి చూపు కాంగ్రెస్ వైపూ చూస్తున్నారన్నారు అనేది నిజం గత అసెంబ్లీ ఎన్నికల్లో సత్యవతి డోర్నకల్,లేదా మహబూబాబాద్ నుంచి టికెట్ ఆశించారు.కానీ దక్కక పోవటంతో కూసింత నిరాశా భావంతో ఉన్నారు.ఇక ఇప్పుడు కడియం శ్రీహరి లాంటి రాజకీయ ఉద్దండులు సైతం పార్టీని వీడెందుకు సిద్ధమవటంతో ఇదే సమయంలో సత్యవతి సైతం కాంగ్రెస్ గూటికి చేరేందుకు రంగం సిద్ధం చేస్తోందని పార్టీ వర్గాల నుంచి సంచారం ఎది ఏమైనా సత్యవతి కాంగ్రెస్ లో చేరితే మహబూబాబాద్ జిల్లాలో కాంగ్రెస్ మరింత భలపడటమే కాకుండా పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపు పెద్ద విషయమేమీ కాదని పలువురి అభిప్రాయం.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

టైమ్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో శానిటైజేషన్ విభాగంలో పని చేస్తున్న ఉద్యోగులను హాస్పిటల్ సూపరెండేంట్ ఏడాది క్రితం అక్రమంగా తొలగించడంతో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని ఆశ్రయించారు. దీనిపై స్పందించిన ఆయన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. శనివారం తిరిగి ఉద్యోగం పొందిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు దామోదర్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ అక్రమాలకు అడ్డాగా మారిందన్నారు. డబ్బులు తీసుకొని నచ్చిన వారికి ఉద్యోగాలుగా నియమించుకున్నారని, డబ్బులు ఇవ్వని వారిని అకారణంగా తొలగిస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి కారణం లేకుండా విధుల నుండి తొలగించారని దీనిపై ఏడాది నుండి న్యాయ పోరాటం చేస్తున్న పట్టించుకునే వారే కరువయ్యారని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ హాస్పిటల్ లలో జరుగుతున్న అవినీతిపై ఫిర్యాదు చేయడం జరిగిందని, ఫిర్యాపు పై స్పందించిన ప్రభుత్వం సూపరెండేంట్ పై చర్యలకు ఉపక్రమించిందని తెలిపారు. తిరిగి తమ ఉద్యోగాలను ఇప్పించిన మాజీ మంత్రి, సూర్యాపేట ఇంచార్జ్ రాంరెడ్డి

దామోదర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యాక్రమంలో త్రివేణి, దుర్గ, సంధ్య, జనమ్మ, అనిత, ఝాన్సీ, కన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకున్న ఆలయ అర్చకులు

టైమ్స్ ఆఫ్ వార్త-ఆలేరు

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక సాయిబాబా దేవాలయంలో అర్చకుడిగా పనిచేస్తున్న శుభం పాండే శనివారం నాడు ఆత్మహత్య చేసుకొని మరణించడం జరిగింది. వివరాలలోకి వెళ్తే ఆలేరు ఎస్.హెచ్.ఓ వెంకట శ్రీను తెలిపిన వివరాల ప్రకారం మొహర్ తాలూకా,సత్న డిస్ట్రిక్ట్, మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శుభం పాండే తండ్రి రెభ పాండే ఆలేర్ పట్టణంలో ఉన్న సాయిబాబా గుడి లో అర్చకుడిగా గత వారం రోజులుగా చేస్తూ జీవనం కొనసాగిస్తున్నడని ఆర్థిక ఇబ్బందులు తాళలేక గుడి ప్రక్కనే ఉన్న భోజనశాల లోని తన గది లో తన యొక్క లుంగీ తో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకుని చనిపోయడని మృతుడి తమ్ముడి అయిన శ్రీ రామ్ పాండే తండ్రి కౌషలేంద్ర పాండే శనివారం ఫిర్యాధు చేయగా అట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

ఆఫీస్ సూపరింటెండెంట్ బుచ్చయ్య సేవలు మరువలేనివి

ఎంజీఎం సూపరింటెండెంట్ వి.చంద్రశేఖర్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ ఆధ్వర్యంలో ఎంజీఎం ఆసుపత్రిలో ఆఫీస్ సూపరింటెండెంట్ గా పనిచేసి శనివారం పదవీ విరమణ చేసిన బజ్జూరి బుచ్చయ్య దంపతులను ఘనంగా సన్మానించి, పదవీ విరమణ పత్రము అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎంజీఎం సూపరిండెండెంట్ వి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... బుచ్చయ్య తన 30 సంవత్సరాల ఉద్యోగ ప్రస్థాన జీవితంలో అటు ఉద్యోగుల నుండి, ఇటు అధికారుల వరకు అందరి మన్ననలు పొంది, సమర్థవంతంగా విధులు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, అభినందించారు. వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ బుచ్చయ్య ఎంజీఎంలో పనిచేసిన కాలంలో విధుల పట్ల పూర్తి నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. హన్మకొండ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ బుచ్చయ్య తనకి గురువుతో సమానమని, పదవీ విరమణ అనంతరం తన శేష జీవితాన్ని ఆరోగ్యంగా సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బుచ్చయ్య దంపతులను గజమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవోలు డాక్టర్ మురళి, డాక్టర్ శ్రీనివాస్, ఎంజీఎం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శంకేష్ శిరీష్ కుమార్, వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, కత్తి రమేష్, లక్ష్మీ ప్రసాద్, ఎంజిఎం యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, రవీందర్, కోశాధికారి నాగేశ్వర్, ఎంజిఎం ఏడి లక్ష్మీరాజ్యం, సిటీ అధ్యక్షులు వెలిశాల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, గద్దల రాజు సంయుక్త కార్యదర్శి వంగ రవీందర్, భాను ప్రకాష్, శ్రీకాంత్, శ్రీలక్ష్మి ఉదయ్, రమణ, యాదగిరి, రమేష్, భాస్కర్, గోపి, సత్యనారాయణ, అర్చన, స్వరూప, రాణి, ఉమాదేవి, మురళి, కిషన్, బుచ్చయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సూర్యాపేట ను పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేస్తాం

మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

ఫ్యాషన్ రంగంలో నగరాల దీటుగా సూర్యాపేట ఎంతో అభివృద్ధి చెందుతుందని,సూర్యాపేట జిల్లాను పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేస్తామని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విజయవాడ జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన వాస ది ఫ్యాషన్ హబ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగుల కొరకు ఎదురు చూడకుండా స్వయం ప్రతిపత్తి పై రాణించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువ పారిశ్రామిక వ్యక్తులకు రెడ్ కార్పోరేట్ పరుస్తుంది అన్నారు. సూర్యాపేట జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. హైదరాబాద్ తదితర నగరాలకు వెళ్లకుండా సూర్యాపేటలోనే వినియోగదారులకు అన్ని రకాల వస్తువులు లభిస్తున్నాయని తెలిపారు. యువ వ్యాపారులు పరిశ్రమలు ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతకుగుడ్ జీవనోపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేనారెడ్డి, రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి, కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, జహీర్, రాపర్తి శ్రీనివాస్ ,దిలీప్ రెడ్డి, శబరి షాపు యజమాని వాస ఉమారాణి, శబరినాథ్ మహేష్ బిందు ఈగ రాములు తదితరులు పాల్గొన్నారు.

రైతులలో ఆత్మ స్థైర్యం నింపడానికి కెసిఆర్ తుంగతుర్తి నియోజకవర్గానికి రాక

తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి నియోజకవర్గం లోని రైతులకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు రాక, నాణ్యమైన కరెంట్ అందక ఎండిపోయిన పంట పొలాల పరిశీలన కోసం తెలంగాణ జాతిపిత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి నుండి ఉదయం 11 గంటలకు అర్వపల్లి - తుంగతుర్తి రహదారి పక్కన వెలుగుపల్లి గ్రామ శివారులోని ఎండిన పంటలను పరిశీలించి, రైతుల సమస్యలను తెలుసుకుంటారు.

లారీ ఢీకొనడంతో టోల్ బూతులుధ్వంసం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండల కేంద్రంలో గల 44వ జాతీయ రహదారి పైన శనివారం చోటు చేసుకుంది. జాతీయ రహదారి పై నిజామాబాదునుండి హైదరాబాదు వెళ్లే మార్గమధ్యంలో అతివేగంతో వచ్చిన కంటైనర్ బిక్కనూర్ టోల్గేట్ వద్ద రెండు టోల్ బూతులను ఢీ కొట్టింది. బూతులలో విధులు నిర్వహిస్తున్న ఒకరికి స్వల్ప గాయాలైనట్లు టోల్ సిబ్బంది తెలిపారు. అనంతరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

బిక్కనూరు సిద్ధ రామేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణం నుంచి స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సిద్ధగిరి రామగిరి సమాధుల వద్ద వరకు పల్లకి సేవలను ఊరేగించారు. పట్టణ ప్రజలు కనులారా పల్లకి సేవలను తిలకించారు.

రోడ్ల మీద వరిధాన్యం కుప్పలు ఆరబెట్టరాదు ఎస్ఐ వంశీ కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో వరి ధాన్యం కోతలు మొదలయ్యాయి.కాబట్టి రైతులు ఎవరుకూడా వరి ధాన్యాన్ని(వడ్లు) రోడ్ల మీద కుప్పలుగా కూడా పోయరాదని,రోడ్లపై ఆరబెట్టరాదని కోరారు. ఈమేరకు సూచనను పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి సహకరించాల న్నారు. తమ సూచనను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని ఎస్ఐ వంశీ కృష్ణ హెచ్చరించారు.

తాటి చెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామశివారులో తాటి ముంజల కోసం చెట్టు ఎక్కి జారిపడి ప్రాణాలు వదిలాడు ఓయువకుడు గ్రామానికి చెందిన మక్కల రాజశేఖర్ అనే యువకుడు తాటి ముంజలు కోయడానికి శనివారం చెట్టు ఎక్కగానే ప్రమాదవశాత్తు జారికింద పడ్డాడు. దీంతో రాజశేఖర్ అక్కడిక్కడే ప్రాణాలు వదిలాడు. జరిగిన సంఘటనపై రాజశేఖర్ భార్య రాజ్యలక్ష్మి పిర్యాదు చేయగా ఆమె పిర్యాదు ఆదారంగా కేసు నమోదు చేసుకోని దర్యాప్తు జరుపుతున్నట్టు ఎడపల్లి ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు.

వాటర్ ట్యాంక్ కూల్చి వేసిన వ్యక్తిపై కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో ప్రభుత్వ నిదులతో నిర్మించిన రక్షిత మంచినీటి పథకం మిని వాటర్ ట్యాంక్ ను కూల్చి వేసిన సంఘటనలో ఇదే గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసినట్టు ఎడపల్లి ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపారు.వాటర్ ట్యంక్ కూల్చి వేసిన సంఘటనపై గ్రామ కార్యదర్శి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్టు ఆయన తెలిపారు.

సైబర్ నేరాల నియంత్రణపై పోలీసువారి అవగాహన

టైమ్ ఆఫ్ వార్త-మాక్లూర్

మాక్లూర్ కేంద్రములో శనివారం గ్రామప్రజలకు హెడ్ కానిస్టేబుల్ నర్సయ్య వారి సిబ్బందితో కలిసి , ప్రజలకు సైబర్ నేరాల నియంత్రణపై ధర్మశాల దగ్గర అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భముగా మోసపూరిత మెసేజ్ లపై అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు బ్యాంకునుండి ఇతరలోన్ అంటూ మోసంచేస్తున్నారని ఒటీపీ చెప్పమని మెసేజ్ పెట్టి, ఓటీపీ ద్వారా బ్యాంకులోని నగతు మొత్తాన్ని దోచుకుంటున్నారని, దీనిపై జాగ్రత వహించాలన్నారు. మైనర్ పిల్లలకు తల్లితండ్రులు, ఇతరులు ఎవరైనా బైకులు ఇస్తే, వారిపై కఠినచర్యలు చేపడతామని అన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒకరు డ్రైవింగ్ లైసెన్ బండి పత్రాలు కలిగి యుండి,హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ప్రజాలను కోరారు. యువత మత్తుపదర్థాలకు అలవాటుపడకూడదన్నారు. అలాగే గంజాయి సాగుచేసిన వారిపై కఠినచర్యాలు యుంటాయాన్నారు.ఈ టైములో ఎలక్షణ్ కోడ్ కలిగి యున్నందున, డబ్బువిషయం లో సరియైన కాగితలుకలిగి కొను విక్రయాలు జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమములో వీరితోపాటు పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ శ్రీను,సురేంబధర్,బాలరామ్, విడిసి అధ్యక్షులు నరేందర్, తాజామాజీ సర్పంచ్ అశోక్ రావు, గ్రామపెద్దలు లక్ష్మి నారాయణ, టీచర్ నారాయణ,కనకయ్య, లక్ష్మన్, పవన్ కళ్యాణ్, రంగం, గ్రామప్రజలు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 31-03-2024

అర్హులైన వారు పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకునేలా చర్యలు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు, పోలింగ్ నాడు అత్యవసర సేవల విధులు నిర్వహించే అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పన పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, వీరి కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద తప్పనిసరిగా ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ నాడు జిల్లాలో ఎన్నికలు విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది పేరు, ఎంప్లాయి కోడ్, హోదా, మొబైల్ నెంబర్, ఓటరు వివరాలు, అసెంబ్లీ సెగ్మెంట్ వివరం, ఓటరు జాబితాలో పార్ట్ సీరియల్ నెంబర్, ఓటరు గుర్తింపు కార్డు నెంబర్ మొదలగు వివరాలు రూపొందించాలని, పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే దిశగా అవసరమైన మేర అదనపు ఫారం 12 లు సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించే సమయంలో అవసరమైన మేర కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఫారం 12 లు అందజేసి ఉద్యోగి ఆప్షన్ తీసుకోవాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది సమర్పించిన ఆప్షన్ ప్రకారం ఏ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద తమ ఓటు హక్కు వినియోగించు

కోవాలి అనే అంశం ఎస్.ఎం.ఎస్ ద్వారా పంపడం జరుగుతుందని, ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరుగుతుందని, దీనికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు సైతం జారీ చేసిందని అన్నారు. ప్రతి జిల్లాలో ఉద్యోగుల నుంచి ఫారం 12 తీసుకొని ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయించాలని, ఆన్ లైన్ లో నమోదు చేసిన ఫారం 12 లు సంబంధిత పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్దకు వెళ్తాయని అన్నారు. ఏప్రిల్ 29 నాటికి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారులు సమర్పించాల్సి ఉంటుందని, ఫారం 7ఏ ను సీ.ఈ.ఓ కార్యాలయం ధ్రువీకరించిన తర్వాత ఏప్రిల్ 30 నుంచి మే 1, 2024 వరకు రిటర్న్ అధికారి స్థాయిలో పోస్టల్ బ్యాలెట్ లను ప్రింట్ చేయాలని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో మే 3న, పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో మే 4 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు స్వీకరించాలని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి ఫారం 12 సమర్పించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బందికి సైతం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, కేంద్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన రవాణా సేవలు, మీడియా, విద్యుత్, బిఎస్ఎన్ఎల్ పోస్టల్

టెలిగ్రామ్ ఆర్టీసీ, అగ్నిమాపక సేవలు, ట్రాఫిక్ పోలీస్ మొదలగు అత్యవసర శాఖల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్స్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు.

ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం... కలెక్టర్

అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.., 85 సంవత్సరాల పైబడి పూర్తిగా నడవలేని సీనియర్ సిటిజెన్లకు, దివ్యాంగులకు, కోవిడ్ పేషెంట్లకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కోవాలనుకునే వారు ఏప్రిల్ 23 లోపు ఫారం 12డి సమర్పించాలని చెప్పారు. రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో దరఖాస్తులను పరిశీలించి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అర్హులను ఏప్రిల్ 25 నాటికి ఎంపిక చేస్తారని తెలిపారు. ఏ.ఆర్.ఓ లు షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటికి వచ్చే షెడ్యూల్ సమాచారం ఓటర్లకు అందించాలని సూచించారు. ఇంటి వద్ద పోలింగ్కు వెళ్లే సమయంలో పోలింగ్ సిబ్బంది వీడియో గ్రాఫర్ తప్పనిసరిగా వెళ్తారని, రాజకీయ పార్టీలకు సైతం సమాచారం అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ అకౌంట్లను ఫ్రీజ్ చెయ్యడం అప్రజాస్వామ్యం

వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జక్కి శ్రీకాంత్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

బిజెపి ప్రభుత్వం రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయడం కోసం కుట్రలో భాగంగానే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఏఐసీసీ యూత్ కాంగ్రెస్ ఎన్.ఎస్.యు.ఐ. అకౌంట్లను ఫ్రీజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జక్కి శ్రీకాంత్ అన్నారు. శ్రీకాంత్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని బలి పీఠం వైపు నెట్టేస్తుందని, ఇష్టానుసారంగా ఇన్కమ్ టాక్స్, సిబిఐ, ఈడీలను ఉపయోగించుకొని రాజకీయ పార్టీలపై, రాజకీయ నాయకులపై కుట్ర పూరితమైన చర్యలు చేయడం రాజ్యాంగానికి విరుద్ధమన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎన్నికల ముందు ఆర్థికంగా బలహీనపరచాలని చూస్తున్నారని కానీ దేశ ప్రజలు మొత్తము రాహుల్ గాంధీని ప్రధాని చేయడం కోసం సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సుప్రీంకోర్టు ఎలక్ట్రోల్ బాండ్లను అడిగినప్పుడు జాప్యం చేసింది బిజెపి ప్రభుత్వమేనని, ఆ ఎలక్ట్రోల్ బాండ్ సమాచారంపై విచారణ జరపాలని, బిజెపి పార్టీకి వచ్చిన ఎలక్ట్రోల్ బాండ్లపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎలక్షన్ కమిషన్ స్పందించకపోవడం ఏంటని..? ప్రశ్నించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టేందుకు మోడీ ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన, రాహుల్ గాంధీ పైన ఎన్నో కేసులు పెట్టి వేధించిన విషయాన్ని ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు. భారత్ జోడో యాత్ర, నాయ్ యాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజల వద్దకు నేరుగా వెళ్లి, వారి సమస్యల పరిష్కారం కోసం పరితపిస్తున్న రాహుల్ గాంధీని దేశ ప్రజలు ప్రధానిగా చూడాలని ఎదురు చూస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి గెలిచే అవకాశాలు చాలా ఉన్నాయి. దానిని ఏ విధంగానైనా దెబ్బకొట్టాలని కాంగ్రెస్ పార్టీ ఆర్థిక మూలాలపైన దాడి చేస్తున్నారని, ప్రజాస్వామ్యవాదులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దీన్ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు.

బిజెపి పాలనలో విద్యారంగం విధ్వంసం

వామపక్ష, బహుజన విద్యార్థి, లౌకిక, ప్రజాస్వామిక, శక్తులు ఐక్యం కావాలి

వామపక్ష, బహుజన విద్యార్థి సంఘాల సమావేశంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ 10 సంవత్సరాల పాలనలో దేశ విద్యారంగం పూర్తి విధ్వంసానికి గురైందని, ఫలితంగా దళిత, గిరిజన, బడుగు, బలహీన, ముస్లిం మైనారిటీ వర్గాల విద్యార్థులు విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, విద్య రంగాన్ని పరిరక్షించుకోవడానికి వామపక్ష, బహుజన విద్యార్థి, లౌకిక, ప్రజాస్వామిక శక్తులు ఐక్యంగా పోరాడాలని రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి పిలుపునిచ్చారు. శనివారం కాకతీయ యూనివర్సిటీలోని ఎకనామిక్స్ విభాగంలో వామపక్ష, బహుజన విద్యార్థి సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి హాజరై, మాట్లాడుతూ... దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వానికి అదానీ, అంబానీ లాంటి ప్రైవేట్, కార్పొరేట్ల అభివృద్ధి పట్ల ఉన్న ఆసక్తి, ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి పట్ల లేదని అన్నారు. దేశంలోని విద్యార్థి, యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా

విఫలమైందన్నారు. విద్య రంగంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలు దేశ విద్యావ్యవస్థను పూర్తిగా కాషాయీకరించే విధంగా ఉన్నదని తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 అమలు ఫలితంగా విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం కొరవడి, కుల, మత విద్వేషాలు రగిలే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో కూడిన ప్రశ్నించే తత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ఓయూ ప్రొఫెసర్ పద్మజాషా, సోషల్ డెమోక్రటిక్ ఫోరం రాష్ట్ర నాయకులు పృద్వి, సామాజిక ఉద్యమకారిని నిర్మల, పి.డి.ఎస్.యు. రాష్ట్ర కార్యదర్శి పి.మహేష్, ఎ.ఐ.ఎస్.ఎఫ్. యూనివర్సిటీల ఇన్చార్జి రహమాన్, పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహారావు, ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, ఏ.బి.ఎస్.ఎఫ్. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంద నరేష్, బి.ఎస్.ఎఫ్. కేయూ అధ్యక్షులు శివకుమార్, టి.వి.వి. కార్యదర్శి గణేష్, ఏ.ఐ.ఎస్.ఎఫ్. హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల ప్రసన్నకుమార్, వామపక్ష, బహుజన విద్యార్థి సంఘాల నాయకులు రంజిత్, మహేష్, స్టాలిన్, సాయి కిరణ్, పృద్వి, రత్నం, సృజన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థ నారాయణపూర్

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రం చెందిన చిలువేరు అంజయ్య - అంజమ్మ దంపతుల కనిష్ట పుత్రుడు శ్రీనివాస్- స్వాతిల రిసెప్షన్ శుక్రవారం రోజున రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో రిసెప్షన్ కు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, సుర్కంటి జనార్దన్ రెడ్డి,ప్రజాజ్యోతి రిపోర్టర్ చిలువేరు వీరేశం, నవతెలంగాణ రిపోర్టర్ చిలువేరు అంజయ్య, చిలువేరు నరసింహ, నేనావత్ లక్ష్మణ్, చిలువేరు కృష్ణ, కర్నాటి నవీన్, బాకారం శీను,వివిధ పార్టీ నాయకులు బల్లెం రామస్వామి, శికిల మెట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త-సంస్థ నారాయణపూర్

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన అర్రురి చంద్రయ్య గతవారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయంగా అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల లింగస్వామి అలాగే మాజీ వార్డ్ సభ్యులు చిలువేరు కృష్ణ శారద 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, చిలువేరు సోమయ్య, చిలువేరు సాలయ్య, గునిగంటి రాజు, శెట్టి కోటప్ప, చిలువేరు శీను, కడారి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా.. ఎవరూ అధైర్య పడొద్దు..

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లందలో మండల పార్టీ అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి ఆధ్వర్యములో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు, అమలు కానీ 420 హమీలీచ్చి గద్దె నెక్కి 100 రోజుల్లో పూర్తిగా వైఫల్యం చెందడం జరిగిందన్నారు. అతి త్వరలోనే ప్రజల విశ్వాసం కొల్పొక తప్పదని తెలిపారు. ఇక బీజేపీ పార్టీ అనేక తప్పుడు కేసులతో పార్టీ నాయకులను ఇబ్బందికి గురి చేస్తున్నదన్నారు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడేది లేదు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని, ఏ ఒక్క కార్యకర్త కూడా అధైర్య పడొద్దని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని వర్ధన్నపేట, ఐనవోలు, పర్వతగిరి మండలాలను నేను ఇంఛార్జి తీసుకుంటాను. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి దయాకర్

రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, అత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమండ్ల ఏలెందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు పోనుగోటి చందర్ రావు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిదులు, రైతు కన్వీనర్, డైరెక్టర్స్, పార్టీ ముఖ్య కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 31-03-2024

నూతన గృహప్రవేశానికి హాజరైన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి బీమ్ భరత్

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ లావణ్య కాశీనాథ్ గౌడ్ నూతన గృహప్రవేశానికి శనివారం రంగారెడ్డి జిల్లా మహిళ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్ హాజరయ్యారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రత పూజలో జ్యోతి పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు జనార్దన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నాయకులు అనంత్ రెడ్డి, శ్రీకాంత్, మల్లికార్జున్, శంకర్, ప్రశాంత్, పెంటయ్య, రామ్ లక్ష్మణ్, మహిపాల్, శ్రీశైలం, కన్నా, మండల, మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త-సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు చిలుకూరి అంజయ్య మనవడు, మునుగోడు యువజన కాంగ్రెస్ నాయకులు బడుగు శ్రవణ్ కుమార్ గారి సోదరుడు బడుగు అరుణ్ కుమార్,సుష్మల వివాహా మహోత్సవం శనివారం రామన్న పేట పట్టణ కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి నారాయణపురం మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి యాదాద్రి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు చిలుకూరి శ్రీనివాస్,బడుగు శ్రీనివాస్,చిలుకూరి రాజు,గజం రాఘవేంద్ర ,గునుగంటి రాజు,బీఆరెస్ నాయకులు వడ్డేపల్లి రాములు సాగర్, తదితరులు,పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ పేర్కొన్నారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం శనివారం నిర్వహించారు. పదో తరగతి అనంతరం విద్యార్థులు అందరూ ఉన్నతంగా రాణించాలని సూచించారు. ఇంటర్మీడియట్ విద్య విద్యార్థి జీవితంలో అతి ముఖ్యమైనదని విజయవంతంగా దాన్ని పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదిగి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఎస్పీ పార్టీ సన్నాహక సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రానున్న లోకసభ ఎన్నికల సందర్భంగా అనగా 31తారీకున బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర కోఆర్డినేటర్ మతరపు బాలయ్య హాజరవుతారని మధిర నియోజకవర్గం అధ్యక్షులు దారేల్లి రమేష్ తెలిపారు. చింతకాని మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశం లో అయన మాట్లాడారు. ఖమ్మం లో జరిగే సన్నాహక సమావేశం లో అభ్యర్థి విజయానికి చేపట్టాల్సిన కార్యాచరణ పై రాష్ట్ర అధ్యక్షులు దిశ నిర్దేశం చేయనున్నందున బీఎస్పీ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.

త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, చింతకాని మండలంలోని గాంధీనగర్, పందిళ్లపల్లి, జగన్నాధపురం, నామవరం, తిరుమలపురం, నర్సింహాపురం, లచ్చగూడెం గ్రామాల్లో పర్యటించి, త్రాగునీటి సరఫరాపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రస్తుతం త్రాగునీటి సరఫరా, బోర్లు, ఓపెన్ బావులు, నీటి వనరుల గురించి అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి విషయమై క్రొత్త బోర్లు, పైప్ లైన్, మోటార్ల మరమ్మతులు తదితరాలు వెంటనే పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. బోరుబావులు, పాత త్రాగునీటి వనరులు పునరుద్ధరించాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, చింతకాని తహసీల్దార్ రమేష్, ఎంపిడివో రామయ్య, అధికారులు తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం కలెక్టర్, చింతకాని మండలంలోని గాంధీనగర్, జగన్నాధపురం, తిరుమలపురం, నరసింహాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, నామవరం, లచ్చగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, రన్నింగ్ వాటర్ తో టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలలకు కాంపౌండ్ వాల్/ ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటుకు, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంపు అవసరం ఉన్నచోట పెంపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఒకే లోకేషన్ లో ఒకటికి మించి ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ రద్దీ, భద్రతా సమస్యలు తలెత్తకుండా వేర్వేరు బ్లాకులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం లోపల ఫ్యాన్లు, లైట్లు వుండేలా, కేంద్రం వెలుపల వెలుతురు వుండేలా లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, చింతకాని మండల తహసీల్దార్ రమేష్, ఎంపిడివో రామయ్య, అధికారులు తదితరులు ఉన్నారు.

ఐఎఫ్పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్)ల ద్వారా డిజిటల్ క్లాసులు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఉన్నత పాఠశాల విద్యార్థులకు డిజిటల్ క్లాసులు చేపట్టాలని, పాఠశాలలకు సరఫరా చేసిన ఐఎఫ్పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్) లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్ చింతకాని మండలం నామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు చేపడుతున్న డిజిటల్ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు 3, కస్తూరిబా బాలికల విద్యాలయాలకు 6 చొప్పున, ఉన్నత ప్రాథమికొన్నత పాఠశాలలకు ఒకటి చొప్పున ఐఎఫ్పి లను పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠాల బోధన, డిజిటల్ తరగతుల ద్వారా సులభంగా అర్థం అవుతుందని, ఉపాధ్యాయులకు బోధన కూడా సులువు అవుతుందన్నారు. అంతకుముందు కలెక్టర్, పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో మౌళిక సదుపాయాలకల్పన ను తనిఖీ చేశారు. పరీక్షలకు సంబంధించి జవాబుపత్రాల రవాణా పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు.

ఘనంగా గణపతి సరస్వతి దాసాంజనేయ స్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపన

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినపురం డివిజన్ పరిధిలోని పంచాయతీ రాజ్ టీచర్స్ కాలనీ ఫేస్ 3,4 లో గల శ్రీగిరి శారదా కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శ్రీశ్రీశ్రీ గణపతి, సరస్వతి,ధ్యానంజనేయ స్వామి విగ్రహ మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, హస్తినాపురం డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యం చారి తో కలసి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీగిరి శారద వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేయడం జరిగింది.

ముస్లింలకు కాంగ్రెస్ పార్టీలో మాత్రమే అత్యధిక ప్రాధాన్యత...

ఇఫ్తార్ విందు లో పాల్గొన్న సునీత మహేందర్ రెడ్డి ఇంచార్జి బండి రమేష్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు..

టైమ్స్ ఆఫ్ వార్త - కుకట్ పల్లి

ముస్లిం మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ప్రాధాన్యతనిస్తుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని హబీబ్ నగర్ లో ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఆయన మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ముస్లింలకు కాంగ్రెస్ పార్టీలో మాత్రమే అత్యధిక ప్రయోజనాలు దక్కుతాయన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, రేష్మ, స్థానిక నాయకులు పలువురు పాల్గొన్నారు...

కూచిపూడి బాబారాణికి నివాళులర్పించిన కొండబాల

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఇటీవల చింతకాని గ్రామంలో మరణించిన పిఎసిఎస్ నాగులవంచ మాజీ చైర్మన్ కూచిపూడి అప్పారావు భార్య కూచిపూడి బాబా రాణి ఫోటోకు పూలు వేసి నివాళులర్పించిన మాజీ మధిర ఎమ్మెల్యే కొండబల కోటేశ్వరరావు, జిల్లా రైతుబంధు నాయకులు మంకెన రమేష్, మాజీ ఎంపీపీ రత్నాకర్, షేక్ జానిమియా, ఆకుల చంద్రయ్య, స్వర్ణ నాగేశ్వరరావు, పునాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన రాచకొండ సీపీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

రాచకొండ పోలీసు కమిషనరేట్‌లో పనిచేసి సాధారణ పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులు రవి కుమార్, అడిషనల్ డిసిపి ట్రాఫిక్ 1, కె.మోహన్ రెడ్డి, ఎస్సై సిసిఆర్బి యం.శ్రీరామ్ రెడ్డి, ఉమెన్ పోలీస్ స్టేషన్, ఉప్పల్ డి. యాదయ్య ఏ ఆర్ ఎస్ ఐ, అంబర్ పేట, స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన జి. రుపెందర్ రెడ్డి,ఏఎస్ఐ నాచారం,డి.లక్ష్మా రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, అంబర్ పేట లను రాచకొండ సిపి కార్యాలయంలో రాచకొండ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ తరుణ్ జోషి మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో సుధీర్ఘ కాలంగా అంకిత భావంతో పనిచేసి పదవీ విరమణ చేస్తున్న అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని సూచించారు. సమాజసేవలో పాలు పంచుకోవాలన్నారు. రిటైర్ మెంట్ డబ్బును భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని డబ్బులను ఆచితూచి ఖర్చు చేయాలన్నారు. ఈ సందర్భంగా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ బెనిఫిట్ ఫండ్ క్రింద 30,000/- రూ మరియు సొసైటీ పొదుపు మొత్తాన్ని చెక్కులను సీపీ వారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీ సీఈఓ అకౌంట్స్ శ్రీమతి సుగుణ,పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్ భద్రా రెడ్డి, ప్రసాద్ బాబు, రంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెలబ్రెటీలకు క్రోమోటోగ్రఫీ పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాడిసన్ డ్రగ్స్ కేసు కీలక మలుపులు తిరుగుతోంది. కేసు నుంచి తప్పించుకునేందుకు ఎవరి ప్రయత్నా లు వారు చేస్తుండడంతో నిందితులను పట్టుకునేందుకు పోలీసులు వారి ఎత్తులకు పైఎ త్తులు వేస్తున్నారు. పార్టీకి వెళ్లిన వారిలో డ్రగ్స్ ను గుర్తించేందుకు వీలుగా క్రోమోటోగ్రఫీ పరీక్షలు నిర్వహించేందుకు పోలీసుల ప్రయత్నం చేస్తున్నారు. దీనికోసం కూకట్‌పల్లి కోర్టును పోలీసులు అనుమతి కోరినా దానికి అనుమతి ఇవ్వకపోవడంతో హైకోర్టునుఆశ్రయించారు. గత నెల 24వ తేదీన రాడిసన్ హోటల్‌లో డ్ర గ్స్ పార్టీ జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో నిందితులుగా మొత్తం 14 మంది ని గుర్తించారు. వీరిలో ముగ్గురు మాత్రమే డ్ర గ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 31-03-2024

కూకట్ పల్లి సర్కిల్‌లో బిఆర్ఎస్‌కు పెద్ద షాక్..

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కున్న ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి సర్కిల్ లో బిఆర్ ఎస్ పార్టీ కి పెద్ద షాక్.. బిఆర్ ఎస్ పార్టీ కి చెందిన ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లేదు లేదంటూనే ఎట్టకేలకు బిఆర్ ఎస్ పార్టీ ని వీడి శనివారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్షి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జీహెచ్ఏంసి మేయర్ గద్వల విజయలక్ష్మి తో పాటు కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈటెల రాజేందర్‌తో మార్నింగ్ వాకర్స్ సమావేశంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం ఫతే నగర్ డివిజన్ లోని ఓల్డ్ ఎయిర్ పోర్ట్ రోడ్ లో మార్నింగ్ వాకర్స్ తో మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్నింగ్ వాకర్స్ వారు ఎదురుకుంటున్న సమస్యలను ఈటెల రాజేందర్ కి తెలిపారు. వారి సమస్యలను అధికారంలో రాగానే పరిష్కరిస్తానని ఈటెల రాజేందర్ తెలిపారు. యోగా చేస్తున్నవారిని కలిసి తమకు మద్దతు తెలపాలని కోరారు. అనంతరం భరత్ నగర్ లోని భరత్ నగర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులను కలిసారు. తనను మల్కాజిగిరి ఎంపీగా కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఖైత్లాపూర్ గ్రౌండ్స్ లో క్రికెట్ ఆడుతున్న యువకులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, అసెంబ్లీ ప్రబారీ పాపయ్య గౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, కంటెస్టెడ్ కార్పొరేటర్స్ కృష్ణగౌడ్, కంచి మహేందర్ వివిధ డివిజన్ల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు....

ఘనంగా రన్ ఫర్ జీసస్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఎల్బీనగర్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలో షిప్ ఆధ్వర్యంలో శనివారం విజయవాడ జాతీయ రహదారి చింతల్ కుంటలోని పల్లవి గార్డెన్ నుండి పెద్ద అంబర్ పేట్ లోని వర్డ్ అండ్ డీడ్ హాస్పిటల్ వరకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో క్రైస్తవులు, యువకులు, మహిళలు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాటలు పడుతూ నృత్యాలు చేస్తూ పాల్గొన్నారు. అనంతరం ఎల్బీనగర్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలో షిప్ హనరబుల్ ఫౌండర్ ప్రెసిడెంట్ అర్చ్ బిషప్ ఎంఎస్ దయానంద్ మాట్లాడుతూ ప్రభువైన యేసుక్రీస్తు లోక రక్షకుడన్నారు. మానవాళి పాప క్షమాపణ కొరకు యేసుక్రీస్తు సిలువపై వేలాడి తన ప్రాణాలు అర్పించారని అన్నారు. యేసు క్రీస్తు మరణించిన మూడు రోజులకు పునరుద్ధాన అయ్యాడని అన్నారు. నేడు ఉదయం పతుల్లగూడ లోని క్రిస్టియన్ గ్రేవి యార్డ్ లో క్రీస్తు పునరుద్ధన ఆరాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఎల్బీనగర్ లో నివసించే క్రిస్తు విశ్వాసకులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో వనస్థలిపురం, ఎల్బీనగర్, హయత్ నగర్, పెద్ద అంబేర్ పేట్, అబ్దుల్లాపూర్ మెట్ కు చెందిన పాస్టర్లు దైవజనులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

వంకర బుద్ధితో వండిన కుండకే ఎసరు పెట్టిండు

- దొడ్ల వెంకటేష్ గౌడ్ పై జిల్లా గణేష్ నేత ఫైర్
- బిఆర్ఎస్ కార్యకర్తల కు క్షమాపణ చెప్పి ని ఇష్టమైన పార్టీ లో చేరు.. జిల్లా గణేష్ నేత

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కార్పొరేట్ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని ఆల్విన్ కాలనీ డివిజన్ బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ నేత డిమాండు చేశారు. దొడ్ల వెంకటేష్ గౌడ్ పార్టీ మార్పు పై శనివారం జిల్లా గణేష్ నేత పత్రికా ప్రకటన విడుదల చేశారు. "శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ఫార్టీ నుండి రెండు సార్లు గెలిచి కోట్లు సంపాదించుకొని ప్రభుత్వం కోల్పోయి మూడు నెలల వ్యవధిలోనే ఫార్టీ మార్పు స్వలాభం కోసం తప్పా మిగతాది ఏమి లేదు. తనే స్వయంగా పలుమార్లు తొంభై శాతం పనులు డివిజన్ లో పూర్తి అయినవి అని మీడియా సమక్షంలో చెప్పిండు. మరి ఇంకా దేనికోసం పార్టీ మారినట్టు ,అసలు ఉద్యమ కాలం నుండి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఫార్టీ ఉనికిని కాపాడుటకు ఆర్థికంగా రాజకీయ పరంగా అప్పటినుడి ఇప్పటివరకు నష్టపోయింది మేము , అయన వెళితే వేళ్ళని మేము మాత్రం మా ఎం ఎల్ ఏ గాంధీ వెంటే ఉంటాం. మొన్నటికి మొన్న కార్యకర్తల అభిష్టం మేరకు బి ఆర్ ఎస్ పార్టీ మారె ప్రసక్తే లేదు అన్న ఈ నక్కజిత్తుల మనిషి తల్లి ఫాలు తాగి రొమ్ము గుద్దిన వైనం. ఈయన రాజకీయ చరిత్రలో ఒక చీకటి రోజు, అసలు ఈయన ఆధ్వర్యంలో ఒక్క నాయకుడు , కార్యకర్త బాగుపడ్డది లేదు , సొంతలాభం తప్పా వేరే ఆలోచన లేదు తనకి, రాజకీయ గురువు ఎంఎల్ఏ కృష్ణరావు స్థానిక ఎంఎల్ఏ గాంధీ ఎం ఎల్ సి నవీన్ రావు ని కాదని ఎందుకు వెళ్లినట్టు నిజంగ చెప్పాలంటే మొదటి సారి కార్పొరేటర్ ఎలక్షన్ లొ కోమరగని వెంకటేష్ గౌడ్ కు టికెట్ వస్తే మాకు అన్యాయం జరిగింది అని కోపంతో పక్కోడి కంచంలో అన్నం లాగి మనోడు కదా అని ఇతనికి పెడితే వంకర బుద్ధితో వండిన కుండకే ఎసరు పెట్టిండు , అసలు కార్యకర్తలకోసం ఫార్టీ మారడం ఏంటి, వెంకటేష్ గౌడ్ మాటల వల్ల బాధపడి పార్టీ మారినవాళ్ళు చాలామంది ఉన్నారు, ఎప్పుడైతే కార్యకర్తలను ఎలక్షన్లో అడ్డమీద కూలీలకన్న హీనంగా చూసినడో అప్పుడే మా దృష్టిలో ఆయన స్తానాన్ని కోల్పోయాడు, అసలు కార్యకర్తలు అని ప్రేమ వలకబోసేటోడు మరి వారు ఉంటున్న స్థలంలో అభివృద్ధి పనులకు వెళ్ళినప్పుడు అక్కడ ఉన్న సీనియర్ నాయకులు కనీసం కలుపుకు పోయే ఆలోచన లేదు. కానీ కార్యకర్తల బాగుకోసం ఫార్టీ మారుతున్న అనడం మాత్రం విడ్డురం. కార్యకర్తలను మహిళలను గౌరవించేది లేదు కనీసం ఒక్క కార్యకర్తకు ఇబంది ఉంటే సంబ్బందిత పీఎస్ కు వచ్చి వారికి న్యాయం చేసిన దాఖలాలు లేవు. కార్యకర్తల మధ్య విబేధాలు ఉంటే ఇరుపక్షాల వాళ్లను కూర్చోబెట్టి ఒక కుటుంబ పెద్దగా మాట్లాడి ఆ సమస్యని పరిష్కరం చేయక పొగా పైపెచ్చు కార్యకర్తలపై కేసు పెట్టించిన చరిత్ర ఉన్నది , అందుకే కదా మన ఫార్టీ వాళ్ళు పార్టీని వీడి ఈ మధ్య కాలంలో చాలామంది వేరే పార్టీలో చేరింది ఇది నిజం కాదా, తాను చేసిన అభివృద్ధి అంటుండు కానీ, బి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానం స్థానిక ఎం ఎల్ ఏ గాంధీ అన్నివిధాల సహకరించి అభివృద్ధికి తగిన ఆర్థిక సహాయాన్ని ఈ డివిజన్ కు ఇచ్చినారు కాబట్టే అభివృద్ధి సాధ్యం ఐనది ఇదంతా తన ఖాతాలో వేసుకుంటే నమ్మే వాళ్ళు ఎవరు లేరు , అసలు కార్పొరేటర్‌గా గెలవకముందు తన పరిస్థితి గెలిచిన తరువాత పరిస్థితి ఎంటనేది సీనియర్ నాయకులకి అందరికి తెలుసు, బి ఆర్ ఎస్ కార్యకర్తల కష్టంతో గెలిచిన నీవు వారికి క్షమాపణ చెప్పి కార్పొరేటర్ పదవికి రాజీనామా చేసి నీకు నచ్చిన పార్టీలో చేరు" అని జిల్లా గణేష్ నేత డిమాండ్ చేసారు. ఇప్పటికైనా అధిష్టానం ఆలోచించి నిజమైన కార్యకర్తలకు అండగా ఉండి వారి ఎదుగుదలకు సహకరిస్తారని ఆశిస్తున్నానని గణేష్ నేత తెలిపారు...

వరంగల్ ఎంపి టికెట్‌ను దొమ్మటి సాంబయ్యకే కేటాయించాలి

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి:

పరకాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో పరకాల మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకులు వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ దొమ్మటి సాంబయ్యకే కేటాయించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. వరంగల్ పార్లమెంటు పరిధిలో అత్యధికంగా 83 లక్షల మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాల సామాజిక వర్గానికి రెండు సీట్లు కేటాయించారు. కాబట్టి దళిత సామాజిక వర్గమైన చిన్న జాతి వారు కాకుండా, ఎక్కువ జనాభా కలిగిన మాదిగ జాతి వారికి వరంగల్ పార్లమెంట్ కేటాయించి, కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ, ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన దోమ్మటి సాంబయ్యకే టికెట్ ఇవ్వాలన్నారు. సాంబయ్యకు కాకుండా ఇతరులకు ఇస్తే ఊరుకునేది లేదు. ఓట్లు చీలిపోయే పరిస్థితి ఉందని, బలమైన అభ్యర్థి ఒక దొమ్మటీ సాంబయ్య మాత్రమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నటువంటి, దళిత సామాజిక వర్గానికి కృషి చేస్తున్న నాయకుడు సాంబయ్య అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిష్టానం పై ఒత్తిడి చేసి, వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కోసం కృషి చేయాలన్నారు. దొమ్మటి సాంబయ్య పార్టీ కోసం ఎంతో పని చేశారు. అలాంటివారిని బరిలో దింపితే అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని, వెంటనే కాంగ్రెస్ అధిష్టానం టికెట్ ను సాంబయ్యకె కేటాయించాలని ధర్నా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద రాంచందర్, కౌన్సిలర్ పసుల రమేష్, మాజీ సర్పంచ్ ఇనగాల రమేష్, మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి, పరకాల మండల, పట్టణ ఎస్సి విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు గూడెల్లి సదన్ కుమార్, ఏకు రవికుమార్, బొచ్చు రవి, బొచ్చు మోహన్, కొక్కిరాల తిరుపతిరావు, పల్లెబోయిన శ్రీనివాస్, ఉడుత సంపత్, గోవింద ఉపేందర్, బొచ్చు భాస్కర్, బొచ్చు అనంత్, కోడెపాక రాజయ్య, మడికొండ సంపత్, పూరెల్ల సూర్యం, అల్లం రఘునారాయణ, గోవిందా రవీందర్, చెరుపల్లి మొగిలి, దొమ్మటి మల్లయ్య, బొచ్చు జితేందర్, దొమ్మటి మధు, ఒంటేరు వరుణ్, అల్లం శ్రీరామ్ దొమ్మటి కృష్ణకాంత్, గోవిందా ప్రకాష్, గొట్టే రమేష్, ఒంటేరు సదానందం, ఒంటేరు సుధాకర్, ఒంటేరు రవికుమార్, మడికొండ చంగల్, కొయ్యడ రాజేష్, బొచ్చు కుమార్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కరీమాబాద్ లో బొడ్రాయి ప్రత్యేక పూజలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

గ్రేటర్ వరంగల్ కరీమాబాద్ నాన్నమియా తోటలో భూలక్ష్మి, శ్రీలక్ష్మి బొడ్రాయి నాభిశీల ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం మహాహోమముల కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ నగర ప్రజలు, కాలనీ ప్రజలు దంపతులతో హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బొడ్రాయి ప్రతిష్టాపన పరిధిలోగల ప్రజలందరూ సుఖ సంతోషాలతో వారి కుటుంబాలు ఆనందోత్సవాలతో ఉండాలని కోరారు. అనంతరం బొడ్రాయి ఉత్సవ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ఆదివారం రోజున అభిషేకములు, కుంకుమార్చనలు, దాన్యాభివాసము, సోమవారం యంత్రపూజ, విగ్రహా ప్రతిష్ట, పూర్ణాహుతి, అనంతరం మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని పిలుపు నిచ్చారు. రాత్రి బలి చల్లుట, పోలి పోయుట కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. వేద బ్రాహ్మణులు, విగ్రహప్రతిష్ట చార్యులు, అకోజ్ రాము చార్యులు పూజ యజ్ఞ నిర్వాహకులు పోలోజు భాస్కరాచారి, పురోహిత బృందంచే వేదమంత్రాలతో పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ బొడ్రాయి కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

యువతకు స్ఫూర్తి ప్రదాత డాక్టర్ ముస్తాక్ అహ్మద్

ముస్లిం కుటుంబాలకు కిట్లు పంపిణీ చేసిన హమీద్ షేక్

టైమ్స్ఆఫ్ వార్త-స్టేట్ బ్యూరో:

మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రఖ్యాత చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ యువతకు స్ఫూర్తి ప్రదాత అని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కొనియాడారు. పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేసేందుకు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ ముందుకొచ్చారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో హమీద్ షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ మాసంలో మానవతా దృక్పథంతో పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను అందజేసిన డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు అద్వితీయమని హమీద్ షేక్ కొనియాడారు. రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లిం సోదర సోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొవాలి. ప్రతీ ఒక్కరిపై అల్లా అనుగ్రహం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముజీబ్ రెహ్మాన్, నజీర్, బాబా తదితరులు పాల్గొన్నారు.

జూన్ 1 నుంచి ఇంటర్ తరగతులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో వ చ్చే విద్యాసంవత్సరం జూన్ 1 నుంచి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు శనివారం రాష్ట్ర ఇంటర్మీడియేట్ బోర్డు 2024 25 విద్యా సంవత్సరానికి అకడమిక్ క్యాలెండర్‌ను ప్రకటించింది. వచ్చే విద్యా సంవత్సరాని కి సంబంధించి పనిదినాలు, తరగతులు, సెలవులు, పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు వి డుదల చేసింది. వచ్చే విద్యాసంవత్సరంలో మొత్తం 227 పని దినాలలో ఇంటర్ విద్యా సంవత్సరం ఉంటుందని తెలిపింది. జూన్ 1 నుంచి ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం తరగతులు మొదలవుతాయి. అక్టోబరు 6 నుంచి 13 వరకు దసరా సెలవులు ఉంటాయని తెలిపింది. 2024 నవంబర్ 18 నుంచి 23 వరకు అర్ధ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. జనవరి 11 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయని ఇంటర్ బోర్డు తెలిపింది. 2025 జనవరి 20 నుంచి 25 వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు, ఫిబ్రవరి మొదటి వారంలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాది మార్చి మొదటి వారంలో ఇంటర్ వార్షిక పరీక్షలు జరుగుతాయని వెల్లడించింది. వచ్చే ఏడాది మార్చి 29 చివరి పనిదినం అని ఇంటర్ బోర్డు వెల్లడించింది. 2025 మార్చి 30 నుంచి జూన్ 1 వరకు వేసవి సెలవులు అమలవుతాయని తెలిపింది.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 31-03-2024

నేడు ఢిల్లీలో సిఇసి భేటీ

నేడు సీఈసీ సమావేశానికి సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టిల హాజరు

నాలుగు పెండింగ్ స్థానాలపై చర్చ

నేడు లేదా రేపు అభ్యర్థులను ఏఐసిసి ప్రకటించే అవకాశం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ పార్టీ వ్యవహరాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీలు నేడు ఢిల్లీకి వెళ్లనున్నారు. నేడు ఢిల్లీలో జరిగే సమావేశంలో వారు పాల్గొననున్నారు. సీఈసీ సమావేశంలో భాగంగా తెలంగాణకు సంబంధించి మిగిలిన నాలుగు లోక్‌సభ స్థానాల అభ్యర్థులకు సంబంధించి అధిష్టానంతో వారు చర్చించనున్నారు. రెండు రోజులుగా నియోజకవర్గాల నేతల అభిప్రాయాలను స్క్రీనింగ్ కమిటీ సేకరించింది. కాగా, ఇప్పటికే 13 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ వరంగల్, ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ స్థానాలను పెండింగ్‌లో పెట్టింది. నేటితో ఈ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులెవరో క్లారిటీ రానుంది. దీంతోపాటు సికింద్రాబాద్ అభ్యర్థిగా ఇప్పటికే దానం నాగేందర్‌ను ఏఐసిసి ప్రకటించగా, ఆయన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకపోతే ఆయన స్థానంలో వేరే అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్టుగా కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఈ అభ్యర్థుల జాబితా నేడు లేదా రేపు ప్రకటించే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

పీ.వీ.కి భారతరత్న తెలుగు తేజానికి చరిత్ర సాధకునికి అరుదైన గౌరవం

సామజిక కార్యకర్త, పివి సేవా సమితి అధ్యక్షులు పిడిశెట్టి రాజు

టైమ్స్ఆఫ్ వార్త-స్టేట్ బ్యూరో:

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల తెలుగు ప్రజలు సగౌరవంగా తల ఎత్తుకునే ఆరుదైన ఘట్టం, తెలుగు ప్రజలు సంబరాలు జరుపుకునే గొప్పరోజని కోహెడ మండల కేంద్రంలో ప్రముఖ సామజిక కార్యకర్త, పీవీ సేవా సమితి అధ్యక్షులు పిడిశెట్టి రాజు మాజీ ప్రధానీ స్వర్గీయ పీవీ నరసింహారావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లా బీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో జన్మించిన ఒక సాధారణ వ్యక్తి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ భారతరత్నగా ఎదిగిన మహానేత దివంగత పీ.వీ నరసింహారావుకీ భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డును ఢిల్లీలో రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పివి ప్రభాకర్ రావు అందుకోవడం ఇరు రాష్ట్ర ప్రజలకు దక్కిన గొప్ప గౌరవంగా భావించాలన్నారు. ఏకాగ్రత, సంకల్పం, కార్యసిద్ధి ఉంటే అసాధ్యం అనేది లేదని నిరూపించిన మన తెలుగు తేజం పి.వి. విలువలతో కూడిన రాజకీయాలు, మచ్చలేని వ్యక్తిత్వం అయన స్వంతం. అత్యున్నత హోదాలో ఉండి దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు అయన తీసుకున్న కీలక ఆర్థిక నిర్ణయాల పునాదులపై నేడు భారతవని పటిష్టంగా నిలిచిందంటే అతిశయోక్తి కాదు అని కొనియాడారు. అంతర్జాతీయ పోకడతో కూడుకున్న నేటి రాజకీయ నాయకులకు సైతం పీ.వీ ఆదర్శప్రాయుడే. పీవీ నరసింహారావుకీ ప్రకటించిన భారతరత్న అవార్డు అందుకున్న మధుర క్షణం అకాశమంత వెలుగులతో పి.వి చిరుధరహాసం యావత్ భారతదేశ ప్రజల కళ్ళ ముందు కదలబోతుందన్నారు. ఏది ఏమైనప్పటికీ పీ.వీ చరిత్రలో తనకంటూ కొన్ని పేజీలు లిఖించుకొని చరిత్ర ఉన్నంత కాలం 145 కోట్ల భారత ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం కల్పించుకున్నారు. నేడు పీ.వీ పేరు సువర్ణ అక్షరాలతో లిఖించబడి చరిత్ర సాధకుడిగా మిగిలిపోయారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పివి సేవా సమితి సభ్యులు రచూరి మల్లేశం, భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు జగదీశ్, కుమ్మర శాలివాహన సంఘం నాయకులు శనిగరం రమేష్, కనుకయ్య, భూమయ్య, రమేష్, సంపత్, శంకర్, తదితరులు పాల్గొన్నారు

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించండి

- భువనగిరి కీర్తి ప్రతిష్ట పతాకాన్ని ఎగురవేస్తా
- సంపాదనే లక్ష్యంగా రాజకీయం చేయడమే కాదు...
- ప్రజాసేవయే పరమార్థం కావాలి
- ఓటు హక్కు దేశ ప్రధానికైనా.

సామాన్య పారిశుద్ధ్య కార్మికురాలికైన ఒక్కటే.

- వంశపారంపర్యంగా తమది సంపన్న కుటుంబమే
- కాషాయ వస్త్రాలు ధరించి జై శ్రీరామ్ అంటే ఓట్లు వేయడానికి ప్రజల అమాయకులు గారు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా

తమది రాజకీయ నేపథ్యం లేని వంశపారంపర్య కర్షక భాగ స్వామ్యం కలిగిన సంపన్న గొల్ల కురుమల సామాజిక వర్గానికి చెందిన కుటుంబమని భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి, గొల్ల కురుమ సామాజిక వర్గ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ యాదవ్ తెలిపారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయనతోపాటు టిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, యాదాద్రి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, ఇతర పార్టీ అగ్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు. తాము తమ వంశపారపర్యంగా సంతరించిన 100 ఎకరాల భూములు రంగారెడ్డి జిల్లాలో కలిగి ఉన్నాయని. తమది సంపన్న కుటుంబం అని ఆయన వెల్లడించారు. ఎంతోమంది రాజకీయ నేతలు తమ సంపాదించుకున్న ఆస్తులను కాపాడుకోవడానికి కోసం డేరా లాంటి ముసుగు వేసుకొని రాజకీయాలలో వస్తున్నారని అధికారం పోయిన తర్వాత అధికార దర్పం కోసం డేరా లేపేసి ఇతర అధికార పార్టీలో చేరుతున్నారే తప్ప చిత్తశుద్ధితో ప్రజాసేవ కోసం రావడంలేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. అంతేగాక ప్రభుత్వాలు మారినప్పుడల్లా వారి అవసరాల మేరకు క్షణాలలో పార్టీలు మారుతుంటారని ఆయన విమర్శించారు.

ఓటు హక్కు అనేది దేశ ప్రధాని కైనా .. గ్రామాలలో పనిచేసే సామాన్య పారిశుద్ధ్య కార్మికుల కైనా ఒకటేనని, ఏకే 47 లాంటి ఓటు హక్కును ప్రజాసేవకు అంకితమైన రాజకీయ నాయకులకు ఓటు వేసి గెలిపిస్తే వారితో వెన్నుదన్నుగా ఉంటూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తూ గొప్ప పేరును సంపాదించుకోవాలని ఆరాటపడుతుంటారని ఆయన తెలిపారు. విద్యార్థి దశ నుండే తాను కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యు ఐ, యువజన కాంగ్రెస్ పార్టీలో పనిచేశారని ఆయన వివరించారు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న ధర్నా రంగారెడ్డి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్గా మూడు పర్యాయాలు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పని చేస్తూ పార్టీ క్యాడర్ మన్ననలను పొందానని తన రాజకీయ ప్రస్థానాన్ని వివరించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో తనను కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నుండి అభ్యర్థిగా బరిలో దిగగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నన్ను ఓడించారని, 2018 లో కాంగ్రెస్ అధిష్టానం తనను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేసే సమయాన అప్పటి టిపిసిసి అధ్యక్షులు ఉత్తంకుమార్ రెడ్డి తన టికెట్ ను ఇతరులకు అమ్ముకున్న నయవంచకుడు, దుర్మార్గపు రాజకీయ నాయకుడు నేటి జిల్లా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అని ఆయన విమర్శించారు. తాను కాంగ్రెస్ పార్టీ నాయకుడైనప్పటికీ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పనిచేస్తున్న తరుణాన కేసీఆర్ తో ఏర్పడ్డ సాన్నిహిత్యానికి పురస్కరించుకొని 2018 లో కెసిఆర్ తనను ఇబ్రహీంపట్నం ఇన్చార్జిగా నియమించిన తరుణాన క్రమశిక్షణ కలిగిన రాజకీయ నాయకుడిగా ఐదు సంవత్సరాలు పని చేసినందులకే తనను భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా కెసిఆర్ ప్రకటించారని ఆయన వివరించారు. తాను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మూడు పర్యాయాలు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా వారి అధిష్టానం ప్రకటించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి అలనాడు జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసి పార్టీ నుండి డిస్మిస్ కు గురైనతువంటి కాంగ్రెస్ పార్టీరాజకీయ అనైతిక రాజకీయ నాయకుడికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భువనగిరి అభ్యర్థిగా ప్రకటించడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. తనను టిఆర్ఎస్ పార్టీలో తీసుకురావడానికి అప్పటి మాజీ భువనగిరి ఎంపీ బూర నర్సయ్య గౌడ్, హైదరాబాద్ నాయకుడు దానం నాగేందర్ వారి కృషి వల్లనే కెసిఆర్ సమక్షంలో టిఆర్ఎస్ లో కలిసేందుకు కీలక పాత్ర పోషించారని వారే టిఆర్ఎస్ పార్టీలో వారి అవసరాలు తీర్చాక పార్టీలు మారే నాయకులు వారే నని ఆయన నిశితంగా విమర్శించారు. కొత్త సీసాలో పాత సారా అన్న చందాన వారి వ్యవహార శైలి ఉందని అన్నారు. ఉద్యమ సమయంలో పూర నర్సయ్యకు కెసిఆర్ ఎంపీ టికెట్ ఇచ్చి గెలిపిస్తే భువనగిరి పార్లమెంట్ లోని ఏడు నియోజకవర్గాలలో ఆయన చేసిన అభివృద్ధి ఏంటో వివరించాలని ఆయన సవాల్ విసిరారు. మరోమారు కెసిఆర్ భువనగిరి ఎంపీ టికెట్ ఇస్తే భువనగిరి సెగ్మెంట్ ప్రజలు ఆయనకు ఓడించారని, తదనంతరం వారి రాజకీయ అవకాశాల కోసం పార్టీ మారిన చరిత్ర బూర నర్సయ్య గౌడ్ అని ఆయన ఎదవ చేశారు. జరగబోయే ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ప్రజలు రాజకీయాల కతీతంగా గెలిపిస్తే భువనగిరి పేరు చరిత్రలో ఉండే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.

రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసిన వ్యక్తి భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి ఓటుకు నోటు దొంగ.. సంతకం ఫోర్జరీ దొంగకు టికెట్ అహంకారంతో రాజకీయం చేస్తున్న రేవంత్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్పనున్నారు. మాజీ టిఆర్ఎస్ ఎమ్మెల్యే గాదరి కిషోర్ గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అబద్దాల పునాదులపై, నయవంచన గ్యారెంటీలతో తెలంగాణ ప్రజలకు, రైతన్నగానికి మోసం చేసి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు, అన్నదాతలు తమ ఓటు హక్కుతో బుద్ధి చెప్పబోతున్నారని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తీవ్రంగా విమర్శించారు. రంగారెడ్డి జిల్లాలో ఎన్ఎస్ యుఐ, యువజన కాంగ్రెస్ నాయకుడిగా పనిచేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి అప్పట్లో సాక్షాత్తు రాహుల్ గాంధీ సంతకాని ఫోర్జరీ చేసి పట్టు పడటంతో ఆయన్ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అతన్ని పార్టీ నుండి డిస్మిస్‌కు గురైన నాయకుడిని, గతంలో ఓటుకు నోటు దొంగ అయినా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, తీసి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దొంగకు తోడుగా మరో దొంగకు భువనగిరి పార్లమెంట్ టికెట్ ఇప్పించి తన చరిత్రను మరో మారు చాటుకున్నాడని గాదరి కిషోర్ వివరించారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి చరిత్రను గుర్తిం చి అప్రమత్తమై రాహుల్ గాంధీ సంతకాల ఫోర్జరీ దొంగను తరిమికొట్టాలని, తెలంగాణ ఉద్యమ నాయకుడు, క్యామ మల్లేష్ ను గెలిపించాలని గాదరి కిషోర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నేతలకు అస్తమానం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను టార్గెట్ చేసుకొని అస్తమానం విమర్శలు చేస్తున్నారే తప్ప, భూగర్భ జలాలు ఎండిపోయి అన్నదాతలు పడుతున్న కష్టాలు, చేసుకుంటున్న ఆత్మహత్యలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పట్టవా అని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ నిశితంగా విమర్శించారు. రైతులు కండగా టిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ఆదివారం నుండి భరోసా యాత్రను జనగామతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాలో పర్యటించనున్నారని ఆయన వివరించారు. జనగామ, సూర్యాపేట నల్గొండ జిల్లాలో సాగునీరు అందక ఎండిపోతున్న వరి పంట పొలాలను కేసీఆర్ పరిశీలించనున్నారని గాదరి కిషోర్ తెలిపారు. ఆదివారం ఎర్రవెల్లి ఫామ్ హౌస్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి, భువనగిరి జగదేవ్ పూర్ చౌరస్తాలో టిఆర్ఎస్ నాయకులు, కేదార్ భారీ సంఖ్యలో పాల్గొని కెసిఆర్ కు ఘన స్వాగతం పలకనున్నారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, గాదారి కిషోర్ తెలిపారు. తదనంతరం జనగామ జిల్లా ధారావత్ తండాలోని అన్నదాతల ఎండిపోతున్న వరి పంటలను పరిశీలిస్తారని ఆయన తెలిపారు.

భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచర్ దొంగ అరెస్ట్..

రెండు లక్షల విలువ చేసే బంగారు పుస్తెల తాడు, పల్సర్ బైక్ సీజ్.లి

కేసు నమోదు, జ్యుడీషియల్ రిమాండ్ కు నిందితుడు.

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా

బిబినగర్ మండలం ఫకీర్ కూడా చెందిన గంగాదేవి సాగర్ ఇంటర్ చదువును మానేసిన అనంతరం మద్యం వ్యసనానికి బానిసై దొంగతనాలకు అలవాటు పడ్డాడని పోలీస్ విచారణలో ఫెయిల్ అయిందని భువనగిరి డి సి పి రాజేష్ చంద్ర వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల భువనగిరి మండలం హనుమాపురం గ్రామానికి చెందిన వృద్ధురాలు రంగ నీలమ్మ ఇంటి బయట మరో ఆడపడుచు తో మాట్లాడుతుండగా వెనక నుండి గంగాదేవి సాగర్ అను దొంగ ఆవిడ మెడలో ఉన్న రెండు తులాల బంగారు పుస్తెలతాడును అప హరించుకొని పారిపోయాడని పోలీసులు తెలిపారు. అనంతరం రంగ నీలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భువనగిరి రూరల్ సిఐ ఎం ప్రభాకర్ రెడ్డి, ఎస్సై సంతోష్ కుమార్ లు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. ఇటీవల అనంతరం చౌరస్తాలో వాహనాల చెకింగ్ జరుపుతున్న సందర్భంలో నిందితుడు గంగాదేవి సాగర్ పల్సర్ వాహనంలో అపరించబడ్డ రెండు తులాల బంగారం పుస్తెలతాడును భువనగిరిలో విక్రయించేందుకు వెళుతున్న సందర్భంగా పట్టు బడినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు అతని నుండి రెండు లక్షల విలువ చేసే బంగారు పుస్తెల తాడు తో పాటు, అతని వాడుతున్న వివో ఫోన్, పల్సర్ వాహనం సిజ్ చేసి జ్యుడీషియల్ డిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ పరిశోధనలో యాదాద్రి భువనగిరి రాచకొండ డిసిపి రాజేష్ చంద్ర ఎసిపి రవి కిరణ్ రెడ్డి సిఐ రూరల్ ఎం ప్రభాకర్ రెడ్డి, భువనగిరి రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ శివ నాగ ప్రసాద్, కానిస్టేబుల్స్ చిన్న కేశవ్ పూసల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

.గ్యారంటీలకు నిధులు ఫుల్

(మొదటి పేజీ తరువాయి)..

ఆర్‌బిఐ పెద్దలకు కూలంకషంగా వివరించి విజయం సాధించడంతోనే ఇంతటి పెద్దమొత్తాల్లో నిధులు వచ్చేందుకు పునాదులు పడ్డాయని ఆ అధికారు లు వివరించారు. అందులో భాగంగానే మొదటి త్రైమాసికంలో అం టే ఏప్రిల్, మే, జూన్‌లల్లో ఆర్‌బిఐ వారం వారం నిర్వహించే సెక్యూరిటీ బాండ్ల వేలం నుంచి 16 వేల కోట్ల రూపాయల నిధులు రానున్నాయని వివరించారు. గడచిన పదేళ్ళల్లో ఎన్నడూ తెలంగాణ రా ష్ట్రానికి ఇంత పెద్ద మొత్తంలో ఆర్‌బిఐ నుంచి నిధులు రాలేదని వివరించారు. కేంద్రంతో, ఆర్‌బిఐతో ఈ నాలుగు నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఎన్నడూ దురుసుతనంతో వ్యవహరించలేదని, లేనిపోని మాటలతో డిమాండ్లు చేయకుండా సానుకూలంగా, సావధానంగా రాష్ట్ర అవసరాలను తెలియజేస్తూనే రుణాలకు తిరిగి చెల్లింపులు కూడా ఎలా చేస్తామోననే కార్యాచరణ ప్రణాళికలను కూడా వివరించడంతోనే ఆర్‌బిఐ మొదటి త్రైమాసికంలో 16 వేల కోట్ల రూపాయల నిధులను ఇచ్చేందుకు నిర్ణయించిందని వివరించారు. ఏప్రిల్ నెలలో 5 వేల కోట్లు, మే నెలలో 6 వేల కోట్లు, జూన్ నెలలో 5 వేల కోట్ల రూపాయల నిధులు విడుదల చేసేందుకు ఆర్‌బిఐ అంగీకరించిందని వివరించారు. ఈ మొదటి త్రైమాసికంలోనే సెక్యూరిటీ బాండ్ల వేలం నుంచి దేశంలోని అన్ని రాష్ట్రాలకు కలిపి 2,54,040 కోట్ల రూపాయల నిధులను రుణాల రూపంలో ఆర్‌బిఐ అందించనుంది. దేశంలోని ఏ రాష్ట్రమైన ఆర్‌బిఐ నుంచి వచ్చే నిధుల కోసమే శాయశక్తులా ప్రయత్నాలు చేస్తుందని, ఇతర బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, ఇన్సూరెన్స్ కంపెనీలు వంటి సంస్థల నుంచి రుణాలు తీసుకోవడానికి దేశంలోని ఏ రాష్ట్రమైన వెనుకంజ వేస్తుందని, అదే పద్ధతిలో తెలంగాణ ప్రభుత్వం కూడా పెద్ద మొత్తాల్లో నిధులు రాబట్టుకోవడానికి పక్కాప్లాన్‌తో ముందుకు వెళ్ళిందని, విజయం సాధించామని సగర్వంగా చెప్పారు. ఎందుకంటే తీసుకొన్న రుణాలను తిరిగి చెల్లించడంలో ఏమైనా ఇబ్బందులు వచ్చినా, ఇంకేమైనా సమస్యలు వచ్చినా ఆర్‌బిఐ అడ్డుపడి ప్రతి రాష్ట్రాన్నీ ఆదుకొంటుందని, అందుకే ఏ రాష్ట్రమైనా ఆర్‌బిఐ నుంచే రుణాలు తీసుకోవాలని ప్రయత్నాలు చేస్తుంటాయని వివరించారు. అదే విధంగా గత పాలకులు గడచిన నాలుగేళ్ళల్లో ఆర్‌బిఐతోగానీ, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖతోగానీ ఎలాంటి సఖ్యతగా వ్యవహరించలేదని, అందుకే ఇవ్వాల్సిన నిధులను ఇవ్వకపోగా ఆంక్షలు విధించారని, గత నాలుగేళ్ళల్లో ఏడాది సగటున 20 వేల కోట్ల రూపాయలనే రుణాలుగా ఇచ్చి చేతులు దులుపుకొన్నారని, దాంతో ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నామని ఆ అధికారులు గుర్తు చేసుకున్నారు. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, కేంద్ర ప్రభుత్వంతోగానీ, ఆర్‌బిఐ పెద్దలతోగానీ సఖ్యతగా వ్యవహరిస్తూ రాష్ట్ర అవసరాలకు కూలంకషంగా వివరించి అడగాల్సిన పద్ధతిలో ఆర్థిక సహకారాన్ని కోరుతున్నారని, అందుకే రికార్డుస్థాయిలో కొత్త ఆర్థిక సంవత్సరంలో 64 వేల కోట్ల రూపాయలను రాబట్టుకునే ఏర్పాట్లు జరిగాయని వివరించారు. వాస్తవానికి ఆరు గ్యారెంటీల్లో అయిదు ఇప్పటికే అమలులోకి వచ్చాయని, అంతేగాక రైతుబంధు పథకంలో సుమారు 93 శాతం మంది రైతన్నలకు పంటల సాగు పెట్టుబడి సాయం అందిందని, మిగిలిన రైతన్నల పంట రుణాల మాఫీ వంటి హామీని కూడా విజయవంతంగా అమలు చేయడానికి అవసరమైన నిధుల సమీకరణ ప్రక్రియలో విజయం సాధించామని ఆ అధికారులు ధీమాగా వివరించారు. 2024-25వ ఆర్థిక సంవత్సరంలో రైతన్నల పంట రుణాలను మాఫీ చేయడమే కాకుండా భవిష్యత్తులో బ్యాంకర్ల నుంచి రైతులకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు కలుగకుండా బ్యాంకులు కూడా రైతుల నేస్తాలుగా పనిచేసే విధంగా ఒక పక్కా ప్రణాళికతో వస్తున్నామని వివరించారు.

ఐదేళ్లదేళ్లకోసారి పార్టీ మారే వ్యక్తా నా గురించి మాట్లాడేది?

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తనపై బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సత్యదూరమని.. ఐదేళ్లకోసారి పార్టీ మారే వ్యక్తి తన గురించి మాట్లాడటమేమిటని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో 'కాంగ్రెస్‌లో చేరుతా.. సాయపడు అన్నా'అని మహేశ్వర్‌రెడ్డి తనను కోరారని.. అలాంటిది ఇప్పుడు తనను టార్గెట్ చేసి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన ఓ రాజకీయ జోకర్ అని వ్యాఖ్యానించారు. శనివారం తనపై మహేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. "కాంగ్రెస్‌లోకి వస్తా.. మంత్రి పదవి కావాలన్నా అని అసెంబ్లీ సమావేశాల సమయంలో మహేశ్వర్‌రెడ్డి నన్ను అడిగారు. మాకే పూర్తి మెజారిటీ ఉంది. ఎవరినీ చేర్చుకునే ఉద్దేశం లేదని చెప్పాను. అది మనసులో పెట్టుకుని ఏదేదో మాట్లాడుతున్నారు. కేంద్రంతో ఆరుగురు మంత్రులు టచ్‌లో ఉన్నారంటూనే.. తమకు అవసరం లేదనడం.. కాంగ్రెస్ ప్రభుత్వంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డినే ఏక్‌నాథ్ షిండే పాత్ర పోషిస్తారనడం మహేశ్వర్‌రెడ్డికి మతిస్థిమితం లేదనడానికి నిదర్శనం. గడ్కరీ, అమిత్ షాలను తాను కలసి షిండే పాత్ర పోషిస్తానని చెప్పినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దీనిపై భాగ్యలక్ష్మి ఆయానికి వారిని తీసుకుని వచ్చి ప్రమాణం చేయాలి. నేను కూడా ప్రమాణం చేస్తా..

బీజేపీతో లాభం లేదన్నారు..

'రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దామంటే తమ (బీజేపీ)వాళ్లు రామ మందిరాన్ని పట్టుకున్నారని... దానితో తెలంగాణలో ఓట్లు పడతాయా'అని మహేశ్వర్‌రెడ్డి నాతో చెప్పారు. తాను సొంత ఇమేజీతో ఎమ్మెల్యేగా గెలిచానని, బీజేపీతో లాభమేమీ లేదని కూడా అన్నారు. కాంగ్రెస్‌లోనే ఉండుంటే మంత్రిని అయ్యేవాడిననీ చెప్పారు. నేను షిండే అవునో, కాదో తెలియదుగానీ.. మహేశ్వర్‌రెడ్డి మాత్రం కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్‌లకు వెన్నుపోటు పొడిచే నయా గాలి జనార్దనరెడ్డి లాంటివారు. మహేశ్వరరెడ్డి వ్యాఖ్యల వెనుక పెద్ద కుట్ర ఉంది. నేను కాంగ్రెస్‌లోనే పుట్టా.. కాంగ్రెస్‌లోనే పోతా...

దిగజారుడు పార్టీ బీజేపీ.. : ఈ దేశంలో పార్టీ చేరికల కమిటీ పెట్టిన దిగజారుడు పార్టీ బీజేపీ. చేరికల కమిటీకి చైర్మన్‌ను కూడా నియమించారు. అయినా ఒక్క కార్పొరేటర్ కూడా ఆ పార్టీలో చేరలేదు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి డబ్బు పంపుతున్నారని ఇష్టమొచ్చినట్టు ఆరోపణలు చేస్తున్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066